

ఘనంగా రంగుల పండగ హెూలీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

రంగుల పండుగ హెూలీని మండల వ్యాప్తంగా మంగళవారం ప్రజలు రంగులు చల్లుకుంటూ సంబరంగా జరుపుకున్నారు. తెల్లవారు జాము నుండి యువత ద్విచక్రవాహరాలపై కేరింతలు కొడుతూ రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. మహిళలు కాముని పాటలు పాడుతూ తెల్లవారుజామున కామ దహనం చేశారు. అనంతరం వారు కూడా రంగుల పండుగను జరుపుకున్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు పిల్లలు అధికారులు అంతా మమేకమై హెూలీని సంతోషంగా జరుపుకున్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
బుధవారం 08 మార్చి 2023



నేడు మంత్రి కేటీఆర్ రాక

- తొర్రూరులో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ బుధవారం వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, పాలకుర్తి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామానికి రానున్నారు. మధ్యాహ్నం 12.25 గంటలకు ఏనుగల్ గ్రామానికి మంత్రి కేటీఆర్ చేరుకుంటారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ఏనుగల్‌లోనే మధ్యాహ్నం భోజనం చేయనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు రోడ్డు మార్గం ద్వారా మంత్రి కేటీఆర్ పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మున్సిపాల్టీకి చేరుకుంటారు. మోడల్ మార్కెట్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారు. స్వర్గీయ మాజీ మంత్రి యతిరాజారావు పార్క్‌లోని ఓపెన్ జిమ్‌ను మంత్రి సందర్శిస్తారు. ఇక్కడే ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా



దినోత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు బతుకమ్మ కుంటలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి హెలికాప్టర్‌లో హైద్రాబాద్‌కు వెళ్లనున్నారు.



జూడో క్రీడలో మేటి జన్ను సుజాత



నవతెలంగాణ-వరంగల్

చిన్ననాటి నుండి క్రీడలపై మక్కువ పెంచుకొని నిరంతరం శ్రమించి జాతీయ స్థాయిలో జూడో క్రీడల్లో తమ ప్రతిభనుచాటుకుని ఎన్నో ప్రశంసా పత్రాల ను జ్ఞాపికలను అందుకోవడంతోపాటు పలువురి పలువురి మనలను పొందిన క్రీడాకారిణి జన్ను సుజాతతో 'నవ తెలంగాణ' రిపోర్టర్ ముఖాముఖి.

రిపోర్టర్ : మొదటగా మీ కుటుంబ నేపథ్యం

జూడో కోచ్: తండ్రి ఆంధ్రయ్య, తల్లి పుష్ప, దేశాయిపేట్ వరంగల్.

రిపోర్టర్ : ఎప్పటినుండి జూడో క్రీడ అంటే ఇష్టం ?

జూడో కోచ్: నాలుగవ తరగతి నుండి జూడో క్రీడా అంటే చాలా ఇష్టం. కోచ్ నాగరాజు నాకుఆదర్శం. చిన్నప్పటినుండే ఆటల్లో చురుకుగా ఉండేదాన్ని నన్ను గమనించిన జూడోకోచ్ నాగరాజు జూడో క్రీడా నైపుణ్యాలను నేర్పాడు. ప్రోత్సహించిన వారు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గురువులు.

రిపోర్టర్: మీకు మీరు మర్చిపోని జ్ఞాపకం ?

జూడో కోచ్ : నాలుగో తరగతి చదువుతున్నప్పుడు ఆల్ ఇండియా బ్రౌన్స్‌లో థర్డ్ ప్లేస్ వచ్చినందుకు ఆల్ ఇండియా క్యాంప్ చేశాను. ఇంత వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో,తెలంగాణలో మహిళలు ఎవరు ఆల్ ఇండియా క్యాంప్ చేయలేదు. అదేవిధంగా ఎన్ఐఎస్(నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్)లో తెలంగాణ రాష్ట్రంలోనే ఇద్దరు మహిళలో అందులో నేనొకరిని.

రిపోర్టర్ : ఏయే ప్రాంతాల్లో జూడో క్రీడను పోటీల్లో పాల్గొన్నారు ?

జూడోకోచ్ : లక్నో,ఒరిస్సా, ఢిల్లీ, బొంబాయి, మధ్యప్రదేశ్, కేరళ, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, నాందేడ్, ఆంధ్రప్రదేశ్, వంటి పలు ప్రాంతాల్లో జుడో టోర్నమెంట్లో పాల్గొని ఒక్కసారి గోల్డ్‌మెడల్స్, బెస్ట్ జూడో ప్లేయర్ వంటి ఎన్నో సన్మానాలు, సర్టిఫికెట్లు వచ్చాయి.

రిపోర్టర్ : వరంగల్ జిల్లాలో కోచ్‌గా మీ సేవలు ?

జూడోకోచ్ : 2017లో ఫిమేల్ జూడో క్రీడలో జేడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియంలో సబ్‌జూనియర్ కోచ్‌గా ఏపీ రెసిడెన్షియల్ హసన్‌పర్తిలో అదేవిధంగా పలు ప్రైవేట్ పాఠశాలలో కూడా కోచ్‌గా విధులు నిర్వహించాను.

రిపోర్టర్ : ప్రభుత్వం నుండి ఏమైనా పారితోషకం వచ్చిందా?

జూడో కోచ్: అప్పట్లో ప్రభుత్వం నుండి రూ.3600 నుండి 12 వేల వరకు పారితోషికం లభించేది.

రిపోర్టర్ : మహిళలకు ఏమి చెప్పదలుచుకున్నారు ?

జూడో కోచ్ : ఎవరి మీద ఆధార పడవద్దు. లక్ష్యం ఏదైతే ఉందో దానిని సాధించే వరకు అలుపెరుగక కష్టపడి సాధన చేస్తే ఏదైనా ఎంచుకున్న లక్ష్యాన్ని పొందడం సులభం.

సమస్యల సాధనలో ముందు ఉండాలి

పబ్బతి నారాయణమ్మ, కో-ఆప్షన్



నవతెలంగాణ-కేసముద్రం

ప్రతీమహిళ తమసమస్యల సాధన కోసం ముందుండి పోరాడాలని ఉప్పరపల్లి కో-ఆప్షన్ సభ్యురాలు పబ్బతినారాయణమ్మ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా 'నవతెలం గాణ' తో మట్లాడుతూ తాను 2004 న మొట్టమొదటి గ్రామ ఐక్య సంఘం స్థాపించి అధ్యక్షురాలుగా కొనసాగుతూ నేడు గ్రామంలో ఏ సమస్య జరిగిన నారాయణమ్మ ముందు ఉంటూ మహిళల కోసం అనేక కార్యక్రమాలు సాధించారు. 2007 సంవత్సరాలో మండల సమాఖ్య 200 మంది మహిళల కు అనేక ప్రభుత్వ పథకాలలో లోన్ లు ఇప్పిస్తే భూములు, బంగారం, కిరాణం , కుట్టు మెషిన్ లు పాడీ పరిశ్రమలతో అభివృద్ధి చెందారు. బీఆర్ఎస్‌కార్యకర్తగా, కో-ఆప్షన్ సభ్యులుగా సేవలు అందిస్తు ఆదర్శంగా నిలుసున్నారు.

రాజీలేని పోరాటాలతోనే మహిళ రిజర్వేషన్లు



నవతెలంగాణ-వరంగల్

మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పటికీ మహిళలపై వేధింపులు సైతం దినదినం పెరిగిపోతం డడం ప్రస్తుతం మనంచూస్తున్నాం. మహిళలపై అణిచివేత వివక్షత వేధింపులు దూరమైనప్పుడే మహిళలకు పూర్తి స్వేచ్ఛ స్వతంత్రం లభిస్తుంది. నేటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఐద్వా రాష్ట్రసహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాలతో 'నవ తెలంగాణ' ముఖాముఖి

రిపోర్టర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై మీ అభిప్రాయం ?

నలిగంటి రత్నమాల: అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల హక్కులసాధన దిశగా ఉద్యమం చేయాల్సిన రోజు ఉద్యమించాల్సిన రోజు. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సాధికారత దిశగా ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. ఈ మహిళా దినోత్సవం ఒక పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నారు. నిర్వహించడం సరైనదేనా... ఎందుకంటే సాధికారత పెద్ద దృక్పథాన్ని తీసుకువచ్చారు. మాటల్లో ఉన్నంత చేతల్లో కనబడుటలేదు.

రిపోర్టర్: మహిళల సాధికారత అంటే ఏమిటి?

నలిగంటి రత్నమాల : ప్రభుత్వాలు డ్వాక్రా గ్రూపులో కూడబెట్టుకోని ఎంతోకొంత బ్యాంకుల్లో డబ్బులు వేయడం తీయడం వాటిని ఒక మహిళ సాధికారతను, ప్రాంతాల్లో డెవలప్‌మెంట్ అనే అంశాలను చూపెడుతుంది.అసలు మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయరంగాల్లో తమవంతుపాత్రను నిర్వహించేదే సాధికారత అనే ఐద్వా తెలియజేస్తుంది. రాజకీయ రంగాల్లో చూసినట్టయితే చట్టసభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్లు నేటికీ అమలు చేయక పోవడం శోచనీయం. కేవలం స్థానిక సంస్థల్లో పంచాయతీ రాజ్‌లో మహిళలకు రిజర్వేషన్ 50శాతం అమలు చేస్తుందని ప్రభుత్వాలు చెప్పుకొస్తుంది. చిత్తశుద్ధితో చేయలేదు.

రిపోర్టర్ : మహిళారిజర్వేషన్లపై మీరు ఏమి చెప్పదలుచుకున్నారు ?

నలిగంటి రత్నమాల : మహిళలు అనేక ఉద్యమాలు రాజీలేని పోరాటాలు వల్ల స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలయ్యాయి. కానీ 33శాతం రిజర్వేషన్ పైన కేంద్ర ప్రభుత్వం మెజార్టీ లేదని కుంటిసాకుతో దానిని వాయిదా వేస్తుంది. కానీ లోక్‌పాల్ బిల్లు, ఆర్టికల్ 371, అలాగే రైతు చట్టాలు, కార్మిక ఉపాధి, చట్టాలను ఎలాంటి మద్దతు లేకుండా బిల్ పాస్ చేసిన చరిత్ర కేంద్ర ప్రభుత్వానికి ఉంది. మహిళా బిల్లు దగ్గరకు వచ్చేవరకు కేవలం మెజార్టీ తక్కువ ఉందనే సాకు చూపుతుందంటే పితృస్వామ్య సమాజం అలాగే మనుధర్మ, బ్రాహ్మణీయ భావజాలంతో మహిళాబిల్లును అమలు చేయడంలో లేదని స్పష్టం అవుతుంది.

రిపోర్టర్ : మహిళలపై వివక్షత ఇప్పటికీ ఉందా?

నలిగంటి రత్న మాల : నేటికీ మహిళల పట్ల వివక్షత ఇప్పటికీ ప్రతీచోట ఏదోరకంగా వుంటున్నది. కొంత మంది మహిళలు చెప్పుకుంటున్నారు. మరికొంత మంది మహిళలు చెప్పుకోలేక పోతున్నారు. గత 10 ఏళ్ల నుండి పరిశీలిస్తే ఆడపిల్లల నిష్పత్తి చాలాతగ్గుతుంది. వెయ్యి మంది పురుషులకు, 914 మంది మహిళలున్నారు. ఇప్పటికీ విద్య, వైద్య రంగాలో పట్టణాలలో 67శాతం,గ్రామాల్లో సుమారు 37శాతం మంది ఉండటం అనేది ప్రభుత్వాలు ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందనేది అర్థమవుతుంది

రిపోర్టర్ : కొవిడ్ తరువాత బాలికల ఎలా ఉన్నది?

నలిగంటి రత్నమాల : కోవిడ్ మహమ్మారి తర్వాత గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్ల విద్య మరింత తగ్గి బాల్య వివాహాలు పెరిగాయి. జోగిని, బసవిని, మాతంగి, వ్యవస్థలు పెరుగుతున్నాయి. ఎందుకంటే ప్రభుత్వాలు తీసుకువస్తున్న మూఢత్వా, మతోన్మాదవిధానాల ప్రభావం తీవ్రంగా పడుతుంది. అట్లాగే యజ్ఞాలు, యాగాలు, దిగంబర స్వాములు, భజనలు, మహిళలను మరింత మతతత్వ ధోరణిలోకి నెట్టేస్తుంది. నమ్మకాలు, విశ్వాసాలు మూఢత్వాలలోకి నెట్టేస్తున్నాయి. వీటినిఅరికట్టే భౌతికవాదభావాలతో నడపవలసిన బాధ్యతనుప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి. భారతదేశంలో ఒకేదేశం, ఒకేమతం, ఒకే భాష, ఒకే సాంస్కృతి, అంటూ ఏ దుస్తులు ధరించాలో, ఏం తినాలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదేశిస్తుంది. దీంతో మహిళలను రెండవ తరగతి మహిళలుగా పరిగణిస్తున్న నేపథ్యం పెరుగుతుంది.

రిపోర్టర్: ప్రస్తుత పరిస్థితిల్లో మహిళలు ఏయేరంగాల్లో ఎక్కువగా కనబడుతున్నారు ?

నలిగంటి రత్నమాల : భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 25, 26 ప్రకారం భారతీయులు మతస్వేచ్ఛతో జీవించాలని ఎవరి మతంవారిదే. మతోన్మాదుల దాడులు ముఖదాడులు పెరుగుతున్నాయి. మరోవైపు పేదరికం, ఆకలిబాధలు తీవ్రమవుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల,నుండి పట్టణ ప్రాంతాలకు వలసలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం 2 కోట్ల ఉద్యోగాల వాగ్దానం ఆటకెక్కడంతో మహిళలు ఇటుక బట్టీల, కార్మికులు పాచిపనికి, మిర్చి కూలీలకు, రోజువారి కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారు. ఈ కార్మికులకు సమానపనికి సమాన వేతనాలు ఇచ్చే ప్రభుత్వం కనీస చర్యలు లేవు. నూటికి 80శాతం ఉన్న శ్రామిక మహిళల జీవితాల్లో మార్పులు రాకుండా ప్రభుత్వాలు మహిళా సాధికత గొప్పలు చెప్పుకోవడం అవుతుంది తప్ప మరోకటి కాదు. ఆయా రంగాలలో పనిచేస్తున్న మహిళలు ఆశ, అంగన్వాడి, బీడీ, బిల్డింగ్, మార్కెట్, ఎల్ఐసి పోస్టల్, టెలికాం, వంటి విద్య వైద్యరంగాల్లో పనిచేస్తున్న మహిళలు కూడా అభద్రత భావానికి గురవుతున్న పరిస్థితులు ఉన్నాయి. 2006లో పని ప్రాంతాల్లో లైంగిక వేధింపులచట్టం వచ్చిన అది కేవలం కాగితాలకే పరిమితమవుతుంది. అలాగే 2011 వచ్చిన నిర్భయచట్టంలో మహిళలపై ఏదైనా ఘటన జరిగినప్పుడు ఒకనెల నుంచి మూడునెలల్లో సమస్య పరిష్కరించాలని చెప్పినా దాని నేటికీ అమలు చేయడం లేదు.

రిపోర్టర్ : మహిళల రక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయా?

నలిగంటి రత్నమాల : మహిళల కుటుంబాలకు ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలు, రుణాలందే పరిస్థితి చాలా తక్కువగా ఉంది. డ్వాక్రామహిళలు వారు కూడా పెట్టిన సొమ్ము బ్యాంకుల్లోకొస్తే అంబానీవంటి కుబేరులు బ్యాంకులను దోచుకపోతున్నారు. కానీ వారికి వడ్డీ లేని రుణాలుగాని అభయ హస్తం, పెన్షన్లు,ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది. సంఘటిత, అసంఘటిత రంగాల్లో మహిళలపై అణిచివేత లైంగిక వేధింపులు పెరుగుతున్నాయి. ఉదాహరణకు హైదరాబాద్‌లో దిశ ఘటన, నర్సంపేటలో ప్రియాంక, భూమికల ఘటన, వరంగల్‌లో డాక్టర్ ప్రీతి ఘటన, 9 ఏళ్ల పసిపాపపై అత్యాచార ఘటనలు, పెరుగుతున్నా రాష్ట్ర మహిళా కమిషన్ వీటిని అరికట్టడానికి వేసిన షీ టీంలో చర్యలు నామమాత్రంగానే ఉన్నాయి.

ఈ విధంగా అణిచివేతకు అత్యాచారాలకు అసమానతలకు గురి చేసే అంశాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలా తీసుకొస్తాయి అనేది ప్రశ్నార్థకంగా మహిళా దినోత్సవం ముందుకు వస్తుంది. ఏదేమైనాప్పటికీ మహిళలు నిరంతరం మహిళా సాధికారతను పెంపొందించడం కోసం అహర్నిశలు పోరాడాల్సిందే.

మహిళలకు మార్గదర్శకం గెజిటెడ్ లైబ్రేరియన్ అలివేలు



నవతెలంగాణ-వరంగల్

కష్టపడి చదివి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించిన మహిళలు చాల మంది ఉన్నప్పటికీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లైబ్రేరియన్ ఉద్యోగం సాధించి, నేటితరం మహిళలకు మార్గదర్శకంగానిలిచిన ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం గెజిటెడ్ లైబ్రేరియన్ ఎం.అలివేలు తో 'నవతెలంగాణ' రిపోర్టర్ ముఖాముఖి.

నవతెలంగాణ : మీ కుటుంబ నేపథ్యం గురించి చెప్పండి

గెజిటెడ్ లైబ్రేరియన్ అలివేలు: మాతల్లి పేరు సావిత్రి, తల్లి అకౌంటెంట్ జనరల్‌లో అకౌంటెంట్‌గా, తండ్రి వెంకట రావు హైదరాబాద్‌లో ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం, తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు కావడం తమకు ఎటువంటి కుటుంబంలో ఇబ్బందులు కలగలేదు.

నవతెలంగాణ రిపోర్టర్: విద్యాభ్యాసం ఎక్కడ?

గెజిటెడ్ లైబ్రేరియన్ అలివేలు: ప్రాథమిక విద్యాభ్యాసం నుండి ఉన్నత విద్యభ్యాసం హైదరాబాద్‌లోనే. ఉస్మానియాలో ఎంఎస్‌సి (బోటనీ), బీఎల్ఐసి పూర్తయింది.

నవతెలంగాణ రిపోర్టర్: మీ ఉద్యోగ ప్రస్థానం ఎక్కడ ప్రారంభమైంది?

గెజిటెడ్ లైబ్రేరియన్ అలివేలు: 1994 ఆగస్టు 1న సెంటర్ లైబ్రరీ సికింద్రాబాద్‌లో ఉద్యోగం ప్రస్థానం మొదలైంది. 2001నుండి గెజిటెడ్ అదిలాబాద్ జిల్లా సెక్రెటరీగా విధులు నిర్వర్తించాను. అక్కడినుండి హైదరాబాదులో 2004లో డిసెంబర్‌స్టేట్ సెంట్రల్ లైబ్రరీ ప్రధాన కార్యాలయం లో పని చేశాను. 2007 నుండి 2018 వరకు అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతిపొంది డైరెక్టర్ఆఫ్‌పబ్లిక్ లైబ్రరీ ప్రధాన కార్యాలయం. 2018 నుండి 20 వరకు ఫుల్ అడిషనల్ ఇన్ చార్జ్ పబ్లిక్‌గార్డెన్ దగ్గర గ్రంథాలయం. 6నెలలు జనగాంలో 2018 నుండి 2023 వరకు గెజిటెడ్ లైబ్రేరియన్ తోపాటు ప్రస్తుతం ములుగు జిల్లా లోని గ్రంథాలయంలో సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నాను.

నవ తెలంగాణ రిపోర్టర్: ఉద్యోగంలో మరిచిపోని జ్ఞాపకాలు ?

గెజిటెడ్ లైబ్రేరియన్ అలివేలు : హైదరాబాదులో లైబ్రేరియన్ గా విధులు నిర్వర్తించినప్పుడు అర్ధరాత్రి 12 గంటల వరకు గ్రంథాలయంలోని నిర్వర్తించాల్సివచ్చేది. అనంతరం అదిలాబాదులో ఉన్నప్పుడు తెల్లవారుజామున మూడు గంటలకు బయలుదేరి అదిలాబాదుకు వెళ్ళేది. తమ కుమారుడు 40 రోజులు ఉన్నప్పుడే ప్రభుత్వ గ్రంథాలయం లో లైబ్రేరియన్ ఉద్యోగం వచ్చింది. మరి ముఖ్యంగా లైబ్రరీ ఉద్యోగం చేయడానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం భర్త సహకారం చాలా ఉంది.

నవ తెలంగాణ రిపోర్టర్: ప్రాంతీయ గ్రంథాలయంలో పుస్తకాలు చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు ఏమైనా వచ్చాయా?

గెజిటెడ్ లైబ్రేరియన్ అలివేలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గత నోటిఫికేషన్ లో ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో చదువుకొని సుమారుగా 20 మంది ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఎస్సై కి పదిమంది క్వాలిఫైఅయ్యారు. గ్రూప్-1లో12 మంది క్వాలిఫై అయ్యారు.

నవతెలంగాణ రిపోర్టర్: మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఇచ్చే సలహాలు ఏమిటి? **గెజిటెడ్ లైబ్రేరియన్ అలివేలు:** మహిళలు కష్టపడి చదువుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా పోస్టులను విడుదల చేసింది. మంచి గా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలి. చదువుకునే రోజుల్లో యువత చెడు మార్గంలో పోకుండా సన్మార్గంలో నడిచి కష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలి.



మహిళా హక్కులకు భంగం వాటిల్లకుండా ఐక్యంగా ముందుకు సాగాలి

- వైస్ ఎంపీపీ సూదిరెడ్డి స్వప్న



నవతెలంగాణ-గోవిందరావుపేట

మహిళా హక్కులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి భంగం వాటిల్లకుండా కాపాడుకునేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని మండల పరిషత్ కార్యాలయం ఉపాధ్యక్షురాలు సూది రెడ్డి స్వప్న అన్నారు. మంగళవారం మండలంలోని లక్నవరం పంచాయతీ దింపల్లెగూడెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా నవ తెలంగాణతో వైస్ ఎంపీపీ స్వప్న మాట్లాడారు.

'దేశ వ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మహిళలకు అన్యాయం జరు గుతూనే ఉంది. మహిళా చట్టాలు, హక్కులను ప్రభుత్వాలు తూచా తప్పకుండా అమలుపర్చకపోవడంతో ఇలాంటి ఘటనలు చోటుచే సుకుంటున్నాయి. మహిళా చట్టాలు, హక్కులను పరిరక్షించుకు నేం దుకు ఐక్యంగా ముందుకు రావాలి. మారుతున్న కాలంతోపాటు మహిళలు అన్ని రంగాల్లో పోటీ తత్వాన్ని పెంచుకొని ముందుకు పోవాలి. ఒకప్పుడు వంటింటి కుందేలుగా ముద్రపడ్డ మహిళ నేడు దేశంలో ప్రతి రంగంలోనూ పోటీతత్వాన్ని పెంచుకొని నిలబ డుతోందని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మహిళా యువత మరిన్ని విజయాలను సాధించాలి. మహిళల ఆరోగ్య పరిరక్షణ విషయంలో మిగతా దేశాలతో పోలిస్తే మనదేశంలో తక్కువగానే ఉంది. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన మహిళలు ఇతర ప్రాంతాల్లో ఆర్థిక స్థితిగతులు సరిగా లేని మధ్యతరగతి మహిళలు రక్తహీనతతో కాలం వెల్లదీస్తున్నారు. యుక్త వయసులో కూడా జీవం చచ్చిన మనుషుల్లా జీవిస్తున్నారు. ఇది హృదయ విదారకమైన పరిణామం. మహిళ స్వచ్ఛంద సేవ సంస్థలు ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి చర్యలు చేపట్టాలి. దేశంతో పోల్చుకుంటే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పి స్తోంది. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తోంది. కేసీఆర్ కిట్ ప్రసూతి మహిళలకు పారితోషికం, పేదింటి ఆడపడుచుల పెళ్లి ఖర్చులకు కల్యాణ లక్ష్మి పథకం, వితంతువులు, వృద్ధ మహిళలకు ఆసరా పెన్షన్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్ల ద్వారా గర్భిణులకు, పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. విద్య వైద్యం రాజకీయం ప్రతి రంగంలోనూ ఇప్పుడు ఉన్న టెక్నాలజీని వినియోగించుకొని మహి ళలు పోటీపడుతూ ఔరా అనిపిస్తున్నారు. తల్లిదండ్రులకు గతంలో ఉన్న ఆడపిల్ల అనే ఉదార స్వభావాన్ని పారద్రోలి కాలం స్థితి గతులు మార్చేస్తున్నారు. భవిష్యత్తులో మరింతగా ఎదిగి దేశ భవిష్యత్తులో కీలక భూమిక పోషిస్తారని ఆశిస్తున్నాం.' అని స్వప్న తెలిపారు.

సామాజిక అవగాహన పెంచుకోవాలి

- సోమలగడ్డ పంచాయతీ కార్యదర్శి సీహెచ్ భారతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మహిళలు పూర్తిస్థాయిలో సామాజిక అవగాహన పెంచుకోవాలని మండలంలోని సోమల గడ్డ గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ భారతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా భారతి నవతెలంగాణతో మాట్లాడారు.

'సామాజికంగా ఉద్యోగరీత్యా ఇంట బయట ఎదురవుతున్న ఒడిదుడుకులను తట్టుకొని ముందుకు సాగాలి. ఉద్యోగం చేసే మహిళలు పని ఒత్తిడిని తట్టుకొని ఉద్యోగంలో ఉన్నత స్థాయిలో రాణించేలా కార్యాచరణతో సానుకూల నిర్ణయాలతో ఎత్తుపల్లాలను అధిగమించాలి. నేటి మహిళ ఒక పక్క కుటుంబాన్ని చక్కది ద్దుకుంటూ మరోపక్క వృత్తిని విజయవంతంగా నిర్వహిస్తూ సమా జానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంట బయట చదువుల్లోనూ క్రీడల్లోనూ రాజకీయాల్లోనూ ఇలా అన్ని రంగాల్లో మహిళలు దీటుగా రాణిస్తున్నారు. నేడు మనం చూస్తున్న ఎలాంటి కాంపిటీష న్లోనైనా పరీక్షల్లోనైనా అమ్మాయిలే ప్రథమ స్థానంలో నిలుస్తూ దేశ గౌరవాన్ని నలు దిశలా చాటుతున్నారు. ఒకానొక సమయంలో ఆడపిల్లలను చులకనగా చూసిన తల్లిదండ్రులు నేడు అబ్బాయిల కన్నా అమ్మాయిలే మేలంటూ బిడ్డల చెంత సేదతీరుతున్నారు. ఒకప్పుడు కుటుంబంలో కుటుంబ పెద్ద తండ్రి మాత్రమే సంపాదన పరంగా ఉండేవాడు. కాలక్రమేనా నేడు సమాజంలో అనేక రకాల మార్పులు సంభవించాయి. అమ్మాయిలు కూడా చదువులో రాణిస్తూ ఉద్యోగాలు చేస్తూ సంపాదనలో భాగస్వాములు అవుతున్నారు. ఆర్థిక అభివృద్ధిలో ముందుంటున్నారు. భవిష్యత్‌లో మహిళలు ఇంకా ముందడుగు వేసి దేశ ఆర్థిక రాజకీయ వ్యవస్థలో నేడున్న పరిస్థితి కంటే మెరుగైన స్థాయిలో కీలక పాత్ర పోషించి దేశ ప్రతిష్టను పెంచుతారని ఆశిస్తున్నాను.' అని సీహెచ్ భారతి తెలిపారు.

సమాజంలో మహిళల పాత్ర కీలకం

ములుగు జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



నవతెలంగాణ -తాడ్వాయి

సమాజంలో మహిళల పాత్ర కీలకమని ములుగు జిల్లా జెడ్పీ వైస్ చెర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నాగజ్యోతిని నవ తెలంగాణ ముఖాముఖి పలకరించింది. వివరాలు ఆమె మాటల్లోనే..

మహిళా ప్రజాప్రతినిధిగా రావడానికి మీ కృషి ? ఎదుర్కొన్న సమస్యలు ?

నాగజ్యోతి : పేద ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్ష ఉన్న కుటుంబం మాది. మా నాన్న బడే ప్రభాకర్ అన్న పేద ప్రజల కోసం అప్పటి పీపుల్స్ (ప్రస్తుతం మావోయిస్టు) పార్టీలో చేరి, పేద ప్రజల కోసం ఎన్కౌంటర్ అయ్యాడు. చిన్నతనం నుండే నేను పేద ప్రజలకు సేవ చేయాలనే భావంతో రాజకీయంలోకి వచ్చాను. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఐటీశాఖ మంత్రి తారక రామారావు, సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉద్యమ నేపథ్యం ఉన్న కుటుంబం మాది కాబట్టి నాకు తాడ్వాయి మండల జెడ్పీటీసీగా టిక్కెట్ ఇచ్చి నన్ను జిల్లా వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అప్పటినుండి నిరంతరం పేద ప్రజలకు సేవ చేస్తున్నాను.

పేదలు, మహిళలల అభివృద్ధికి మీరు చేస్తున్న కృషి ?

నేను సుమారు 2019 సంవత్సరం కాల్వపల్లి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాను. అదే సంవత్సరం అత్యధిక మెజార్టీతో జడ్పిటిసి గా ఎన్నికై, జడ్పీ వైస్ చైర్మన్ గా ఎన్నికైనప్పటినుండి పేద ప్రజల కోసం ఏజెన్సీలో కషి చేస్తున్నాను. ప్రత్యేకంగా మహిళల కోసం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను మహిళా లోకానికి అందే విధంగా కషి చేశాను. బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లతో పాటు మహిళలకు ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలు, రాజకీయంలో ప్రత్యేక రిజర్వేషన్లు, విద్య, వైద్య, రంగాల్లో మహిళలకు పెద్దపీట వేసింది. ములుగు ఏజెన్సీలో ప్రతి అర్హత గల మహిళకు సంక్షేమ పథకాలు, అభివద్ధి ఫలాలు అదేవిధంగా నిరంతరం కషి చేశాను.

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై మీ స్పందన?

నేను ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు జిల్లా వ్యాప్తంగా అలాంటి సమస్య జరగలేదు. మా ఏజెన్సీలో పోలీస్ శాఖ, మహిళా, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖలు పగడ్బందీగా విధులు నిర్వహిస్తున్నాయి. మహిళలకు పూర్తి రక్షణ ఉంది. ఇప్పటివరకు మహిళలకు అలాంటి సమస్య ఉత్పన్నం కాలేదు.



రాబోయే ఎన్నికల్లో మీరు ఎమ్మెల్యే బరిలో పోటీలో ఉన్నారా ?

మా కుటుంబం గతం నుండి ఉద్యమ నేపథ్యం గల పేద ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్ష ఉన్న కుటుంబం కాబట్టి, దాన్ని గుర్తించి సర్పంచ్ గా ఎన్నికైన నన్ను తాడ్వాయి జెడ్పిటిసిగా టిక్కెట్ ఇచ్చి గెలిపించి, ములుగు జడ్పీ వైస్ చైర్మన్ గా చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి, ముఖ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, ములుగు ఇన్చార్జి మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, మిగతా బిఆర్ఎస్ పెద్దల ఆశీస్సులు మేరకు, వారి అనుమతి ప్రకారం నాకు అవకాశం ఇస్తే ప్రజాసేవ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నా. నేను బిఆర్ఎస్ పార్టీకి కట్టుబడి ఉన్న. పెద్దలు అధిష్టానం ఏ విధంగా చేస్తే ఆ విధంగా కట్టుబడి ఉంటా..

చివరిగా మహిళా లోకానికి మీరిచ్చే సందేశం ?

మహిళలు లేకపోతే దేశ అభివద్ధి ఉండదు. సమాజాభివద్ధిలో మహిళ పాత్ర నిర్వచనీయం, ఇది గుర్తించిన బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. అందులో భాగంగా నేడు మహిళా దినోత్సవ సందర్భంగా ప్రత్యేకంగా మహిళలకు, మహిళ మణులకు 'ఆరోగ్య మహిళ' పేరిట ఎనిమిది రకాల అనారోగ్య సమస్యలకు ఉచిత వైద్యం కార్యక్రమం ప్రారంభించారు. మహిళలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాటిని సద్వినియోగం చేసుకొని విద్యా, వైద్య, ఆరోగ్య, ఉద్యోగ, ఉపాధి అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను.

మహిళ సాధికారితే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలి

- డిప్యూటీ తహసీల్దార్ జరుపుల మమత



నవతెలంగాణ-గోవిందరావుపేట

మారుతున్న కాలానికి అనుగుణంగా అభివద్ధి చెందుతున్న టెక్నాలజీ సహాయంగా మహిళ సాధికారతే లక్ష్యంగా మహిళలంతా తమ హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని గోవిందరావుపేట మండలం డిప్యూటీ తహసీల్దార్ జర్పుల మమత అన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం డిప్యూటీ తాసిల్దార్ మమత నవ తెలంగాణతో మాట్లాడారు. సమాజంలో ప్రతి మహిళ ఒక గహిణి మాత్రమే అనే పదానికి తావు లేకుండా సమాజంలో అందరూ సమానమే అని విధంగా ప్రతి రంగంలోనూ మహిళలు ప్రథమ స్థానంలో రావాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా సమాజంలో సామాజిక ఆర్థిక మానసిక బలహీనతలను అధిగమిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని పోటీతత్వం పెంచుకొని నిరూపించుకొని అబల కాదు సబల అని సమాజం చెప్పుకునే విధంగా ఉండాలన్నారు. రాజ్యాంగ హక్కులను పాలక ప్రభుత్వాలు పక్కాగా అమలుపరిచేలా అన్యాయం జరిగిన ప్రతి ప్రాంతంలో సంఘటితంగా ఎదుర్కొనాలని సూచించారు. విద్యాపరంగా పట్టణాలు మారుమూల ప్రాంతాలు అనే తేడా లేకుండా ఇప్పుడున్న టెక్నాలజీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని సమస్థాయిలో ఫలితాలను సాధించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ మహిళలకు ఆర్థికంగా రాజకీయంగా ఇతర రంగాలలో కూడా రిజర్వేషన్ పరంగా రావలసిన వాటాలను ఇవ్వకుండా కాలయాపన చేయడం సమంజసం కాదు అన్నారు. రాజ్యాంగ హక్కుల ప్రకారం రాజకీయంగా ఆర్థికంగా న్యాయపరంగా ప్రకటించిన అన్ని రంగాల్లోనూ సమానత్వం కల్పించాలని అన్నారు. విద్యాలయాల్లో కానీ కాలేజీల్లో కానీ ఉద్యోగాలు చేసే ప్రాంతంలో కానీ మహిళలకు సరైన భద్రత లభించకపోవడం ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలే కారణమని మహిళ చట్టాలను సక్రమంగా అమలుపరచినట్లయితే మహిళలకు అన్నింట భద్రత ఉంటుందని అన్నారు. మహిళల మాన ప్రాణ తదితర భద్రత కోసం చట్టాలను మరింత కట్టుదిట్టంగా అమలు పరచాలని అన్నారు. కుటుంబంలో తల్లిదండ్రులు పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు సోదర భావాన్ని అలవర్చే విధంగా నైతిక విలువలపై శిక్షణ నేర్పించి ఇవ్వాలన్నారు. డాక్టర్ ప్రీతి విషయం చాలా బాధాకరమని, మరో సంఘటనకు తావు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఇలాంటి సంఘటన పట్ల మానసికంగా ఆత్మస్థైర్యాన్ని కూడగట్టుకుని ఇలాంటి సంఘటనలను ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉండాలని అన్నారు. బాలికల స్థాయి నుండి ఆత్మ రక్షణ కోసం కరాటే వంటి విద్యలను బాలికలకు కూడా పూర్తిస్థాయిలో నేర్పించినట్లయితే వారి ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచి స్థాయి నుండి మొదలుకొని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలను అధికారులను ప్రజాప్రతినిధులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఇప్పుడు మన భారత ప్రభుత్వం రక్షణ రంగంలో కూడా అన్ని స్థానాల్లో మహిళలను వారి సామర్థ్యాన్ని బట్టి భర్తీ చేస్తూ మహిళలు సమానమైన అంటూ సంకేతాలు పంపిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లోనూ ఉన్నటువంటి అన్ని రకాల అవకాశాలను పునికి పుచ్చుకొని దీటుగా ముందుండాలని మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఘనంగా హెూలీ సంబురాలు..

నవతెలంగాణ -తాడ్వాయి

మండల వ్యాప్తంగా హెూలీ సంబురాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య మంగళవారం ప్రజలు హెూలీ పండుగను



జరుపుకొన్నారు. మండల కేంద్రంలో స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మాజీ మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హెూలీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో ఏ వీధిలో చూసినా హెూలీ వేడుకలు కనువిందు చేశాయి. బంధాల సర్పంచ్ ఊకే మోహన్ రావు ఆధ్వర్యంలో బంధాల ఏజెన్సీ అడవుల్లో ఘనంగా హెూలీ ఉత్సవాలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, చిన్నారులు, యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలుచోట్ల హెూలీ సందర్భంగా కామదహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు.



































మహాదేవపూర్ మండల కన్వీనర్ గా బెల్లంపల్లి సురేష్ మాదిగ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో నూతనంగా బట్టు విజయ్ మాదిగ జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో .మంగళవారం బెల్లంపల్లి సురేష్ మాదిగను మండల కన్వీనర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేస్తానని మంద కృష్ణ



మాదిగ పిలుపు మేరకు ఏ పిలుపు ఇచ్చిన ముందు వరుసలో ఉంటానని అన్నారు. వర్గీకరణనే ధ్యేయంగా పని చేస్తానని తన ఎన్నికకు సహకరించిన తూటీచర్ల దుర్గయ్యకు లింగాల సమ్మయ్యకు , తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చిన జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు.



హెూలీ వేడుకలు

నవతెలంగాణ -కొడకండ్ల

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు.



బండ ప్రకాష్‌ను కలిసిన పుట్ట

నవతెలంగాణ- మహదేవపూర్

హైదరాబాద్ లో ఇటీవల శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌ను మంగళవారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

































అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వరంగల్, హనుమకొండ
బుధవారం 08 మార్చి 2023





ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయండి

ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ జె.శ్రీలత



నవతెలంగాణ-హన్మకొండ

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రత్యే క ఇంటర్వ్యూ. నమస్తే మేడం మీ కు ప్రపంచ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు.

నవతెలంగాణ : మీరు ఇంతకుముందు ఎక్కడ విధులు నిర్వహిం చారు? వరంగల్ రీజియన్ మేనేజర్‌గాఎప్పుడు బాధ్యతలుచేపట్టారు ?

ఆర్ఎం : 1998 సంవత్సరంలో ఆర్టీసీలో డిపో మేనేజర్‌గా ప్రస్థానం ప్రారంభించాను. 2000 నుండి 2002 వరకు జనగామ డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించాను. అనంతరంబదిలీపై బస్ భవన్ లో లీగల్ అడ్వైజర్‌గా విధులు నిర్వహించి 2022వ సంవత్సరంలో వరంగల్ ఆర్ఎం గా బాధ్యతలు స్వీకరించాను.

నవ తెలంగాణ : వరంగల్ రీజియన్‌లో ఎన్ని బస్సులు ఉన్నాయి ? కొత్తగా ప్రభుత్వం ఎన్నిబస్సులు వరంగల్‌కు కేటాయించింది ? ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు ?

ఆర్ఎం : వరంగల్ రీజియన్‌లో 530 ఆర్టీసీ బస్సులు, 332 అద్దెబస్సులు నడుస్తున్నాయి. ప్రభుత్వం కొత్తగా ఈ సంవత్సరం 14 హైటెక్, మూడు డీలక్స్ బస్సులు కేటాయించి పంపించారు. 145 మంది డ్రైవర్లు 1613 మంది కలెక్టర్లు,334 మంది గ్యారేజీ ఉద్యోగులతోపాటు 310 మంది వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు.

నవ తెలంగాణ : డ్రైవర్లకు డబుల్‌డ్యూటీ ఇవ్వడం వల్ల వారు అలసటతో డ్రైవ్‌చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయంటారు నిజమేనా?

ఆర్ఎం : డ్రైవర్లకు డబుల్ డ్యూటీ వేస్తామనడం నిజంకాదు. వారి డ్రైవింగ్ సామర్థ్యం, వయస్సును బట్టి డ్యూటీలు వేస్తున్నాం

నవ తెలంగాణ : డ్రైవర్లకు అనారోగ్యం కలిగినపుడు మెడికల్ డిపార్ట్‌మెంట్ వారు మెడికల్ లీవ్‌ఇవ్వడం లేదు అంటున్నారు నిజమేనా?

ఆర్ఎం: లేదు నేను బాధ్యతలు స్వీకరించిన వెంటనే కార్మికులందరికీ మెడికల్ టెస్టులు చేయించా. ఆ నివేదికల ప్రకారం ఏబిసిడిలుగా విభజించాం. వారు డ్రైవింగ్ చేయలేని పరిస్థితిలో ఉంటె తప్పకుండా సిక్‌లీవ్ ఇస్తున్నాం అలాగే వారి మెడికల్ రిపోర్ట్ ప్రకారం డ్యూటీలు వేస్తున్నాం కొంతమందికి మా రిపోర్టుల ద్వారానే షుగర్ బీపీలు ఉన్నాయని తెలిసాయని వారే అంటున్నారు.

నవ తెలంగాణ : ఆర్టీసీ బలోపేతానికి మీరు తీసుకునే చర్యలు ?

ఆర్ఎం: ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను నడుపుతున్నాము. ఆర్టీసీ ఆదాయాన్ని పెంచే క్రమంలో ప్రజలతోమమేకమవుతూ గ్రామాల్లో ఆర్టీసీసంస్థలచే ప్రజా సదస్సులను నిర్వహిస్తూ ప్రజలు ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలుకూడా ఆర్టీసీని బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేయాలి సురక్షితమైన సుఖమంతమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయండి... ఆర్టీసీని కాపాడండి.

మహిళల ఆర్థిక అభ్యున్నతి చాలా అవసరం

ఐసీడీఎస్ సీడీపీఓ బి.భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-పరకాల



నేటి మహిళలు సమాజ అభివృద్ధిలో ఆర్థికంగా అభ్యున్నతిని కలిగి ఉండడంతో పాటు ఆర్థిక సామాజిక విద్య రంగాల్లో నైపుణ్యతను కలిగి ఉన్న ప్పుడే సామాజిక స్థితిగతులకు అనుగుణంగా జీవించగలుగుతామని అన్నారు. నేటిమహిళలకు చదువుతోపాటు కుటుంబబాధ్యతలు చాలా అవసరం. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా, సెల్‌ఫోన్లు, టీవీలు నేటియువతపై ఎంతగానో చెడు ప్రభావం చూపె డుతుంది అందుకు తగినట్లుగా స్థానిక ప్రభుత్వం ప్రత్యేక అవగాహన కలిగేవిధంగా శిక్షణ తరగతులను సైతం కల్పించడంతోపాటు మానసిక స్థితిగతులపై అధ్యయనం చేసేవిధంగా ప్రచార మాధ్యమా ల్లో అవగాహన కల్పిస్తే బాగుంటుంది. నేటి మహిళలకు సమాన స్థాయిలో రిజర్వేషన్లు కల్పించడంతోపాటు మహిళల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఆడపిల్లల సంఖ్య ముఖ్యంగా మన దేశంలో చాలా పడిపోతుంది అందుకు అనుగుణంగా ఆడపిల్లల సంఖ్య పెంచే విధంగా ప్రభుత్వంతో పాటు వైద్యులు తగు చర్యలు తీసుకోవడంతో పాటువారి అభివృద్ధికి సహకారాన్ని అందించాలి. ముఖ్యంగా ఆడపిల్లలపై ప్రత్యేక శద్ధం కనబరచాలి .

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండే విధంగా పౌష్టికాహారాన్ని, నాణ్యమైన పద్ధతిలో అందించేందుకు కుటుంబ సభ్యులు ముందు ఉండాలి. సెల్ ఫోన్లు మంచి చెడుకు ఏది బాగుంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత యువతపై ఉంటుంది. బాలింతలు ,చిన్నపిల్లలపట్ల వారి మనోవికాసానికి ఆరోగ్య అభివృద్ధికి తగిన తోడ్పాటునందిస్తే నేటిసమాజంలో మహిళల అభివృద్ధి ఎంతో గణనీయంగా పెరగడంతో సమాజ అభివృద్ధి సైతం అభివృద్ధి చెందుతుంది.

ప్రతీ మహిళ క్రమశిక్షణ పట్టుదలతో ముందుకు సాగాలి

ధర్మసాగర్ తహశీల్దార్ మార్కాల రజిని ఇంటర్వ్యూ

పువ్వుపుట్టగానే పరిమళిస్తుంది అనేమాట ఒకప్పటిది. పుట్టగానే కాదు. క్రమక్రమంగా పరిమళిస్తుంది.అనే మాటను తనకు ఆపాదించుకొని జీవితంలో తనకు ఎదురైనా కష్టాలనుమెట్లుగామలుచుకుని పట్టుదల,ధైర్యమే పునాదిగా ముందుకు సాగుతున్న ఒక మహిళ జీవిత విశేషాలు..... సమాజం ఒక మనిషిని ఒకేకోణం నుండి చూడడం కాదు. కోణాల నుండి చూడాలి అన్నది ఆమె మాటల్లోనే అనేకం. చిన్నతనంలోనే 12సంవత్సరాల వయసులో తండ్రిని కోల్పోయి నా మొక్కవోని పట్టుదలతో ఆత్మస్థైర్యంతో పేదరికాన్ని సాకుగా తీసుకోకుండా 10వ తరగతిలో బాలికల రెసిడెన్షియల్ స్కూల్ హసన్‌పర్తి నుండి రాష్ట్రస్థాయిలో ఏడవ ర్యాంకును సాధించిన ఘనత ఆమెది. కుటుంబ నేపథ్యం దృష్ట్యా 17 ఏళ్ల చిన్న వయసులో వివాహం జరిగినప్పటికీ వివాహం మహిళ అభివృద్ధికి ఆటంకం కానే కాదని నిరూపిస్తూ, డిగ్రీ బిఈడి పూర్తి చేసుకుని 1998 డిఎస్సీ ద్వారా సెకండరీ గ్రేడ్ టీచర్‌గా నియామకమై,వేలేరు మండలం వేలేరులో దాదాపు పదేళ్లఉపాధ్యాయురాలుగా ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి, 2007 గ్రూప్ 2 ద్వారా డిప్యూటీ తహశీల్దారుగా ఏపీపీఎస్సీ నియమితురాలై ప్రస్తుతం ధర్మసాగర్ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న మర్కాల రజిని తహశీల్దార్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ.



నవ తెలంగాణ రిపోర్టర్ : వివాహం మహిళలకు అడ్డంకి కాదని మీరు భావిస్తున్నారా?

తహశీల్దార్ : అవును మహిళా ప్రగతికి అన్నిరంగాల్లో దూసుకుపోవడానికి వివాహం అడ్డు కాదు. మనలో సాధించాలనే తపన ఉన్నప్పుడు ఎటువంటి ఆటంకాలు వచ్చిన మనల్ని ఎవరు ఆపలేరు.

నవతెలంగాణ రిపోర్టర్ : మహిళలను ప్రస్తుతం సమాజం చిన్న చూపు చూస్తుందని భావిస్తున్నారా?

తహశీల్దార్ : కాదు సమాజం అంటేనే రకరకాల మనస్తత్వాలు ఉన్న విభిన్న వ్యక్తుల కలయిక, కొంతమంది వ్యక్తులనుబట్టి మనం సమాజాన్ని మొత్తం తప్పు పట్టలేము. అయినప్పటికీ పురుషులతో సమానంగా అన్నిరంగాలలో స్త్రీలకు ప్రాధాన్యత ఇవ్వరు అనేది నిర్వివాదాంశం. అలాగే ప్రతి విషయంలో లింగవివక్ష కొనసాగుతూనే ఉంది. ఆడవారిని చిన్నచూపు చూడడం కుటుంబం నుండి మొదలవుతుంది. కుటుంబ స్థాయిలో చిన్నప్పటినుండి పిల్లలకు ఆడామగా తేడా కనపడనీయకుండా పెంచితే కొంతమంది వరకు ఈ లింగవివక్ష రూపుమాపవచ్చు. ఇప్పటికీ ఏ స్థాయిలో ఉన్నప్పటికీ ఆడవాళ్లు తమ సమస్యలు చెప్పుకోవడానికి వెనుకడుగువేస్తూనే ఉంటారు. కారణం చెప్పిన ముందుగా తప్పు పట్టేది ఆడవారినేకాబట్టి. అంతేగాక ఒక మహిళ వారి కంటే ఉన్నతస్థానం చేరుతుంది అంటే,తన సొంతశక్తితో కూడా చాలామందిని మగవాళ్ళకిందకు పడవేయడానికి ప్రయత్నిస్తారు.ఎన్ని మాటలు చెప్పినా ముందుగా ప్రతి వ్యక్తి మానసిక ఆలోచనల్లో మార్పు వస్తేనే సమాజంలో మహిళలు ముందుంటారు. మహిళలుకూడా ధైర్యంగా అన్ని సవాళ్లకు ఎదుర్కొంటు ముందుకు పోవాలి.ప్రతి విషయంలో భావోద్వేగాలకు గురికాకుండా, మానసికంగా బలంగా తయారు కావాలి. ఒక మహిళ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనగలిగితే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుంది. అలాంటి కొన్ని కుటుంబాలు కలిస్తేనే సమాజం అవుతుంది. కాబట్టి ప్రతి మహిళ తనలోని శక్తియుక్తులను 100శాతం ఉపయోగించుకోవాలి.

నవతెలంగాణ రిపోర్టర్ : మీరు మహిళగా ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు ?

తహశీల్దార్ : మహిళలు కుటుంబంలో ఆయన సమాజంలోని ఏస్థానంలో అయినా సమర్థవంతంగా విధులు నిర్వహించగలరు. పురుషులతో పోలిస్తే పని నాణ్యత కష్టపడేతత్వం స్త్రీలలో ఎక్కువ అయినప్పటికీ ఒక మహిళ అధికారిగా కొన్ని సమస్యలు ఎదుర్కొనడం సహజం. ఒకే పని ని మగవాళ్లు చేస్తే ఒకలాగా మహిళలు చేస్తే మరోలాగా భావించే వ్యక్తుల మనస్తత్వాలతో తేడా రానంతవరకు మహిళలకు సమస్యలు తప్పవు. మహిళలు కూడా తాము తక్కువఅనే భావన మనసులో నుండి తీసివేసి ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలి.

నవతెలంగాణ రిపోర్టర్ : చట్టసభల్లో రాజకీయాల్లో మహిళల ప్రాతినిథ్యంపై మీ అభిప్రాయం ?

తహశీల్దార్ : మహిళలకు ఏ పని అప్పగించిన సమర్థవంతంగా పూర్తి చేయగలరు. ఇప్పుడున్న రాజకీయాల్లో ఒక పురుషుని భార్యగాను తోబుట్టువులగాను తప్ప తన సొంత రాజకీయాలలో పాల్గొని ఎదిగినమహిళల సంఖ్య చాలా తక్కువ అలా కాకుండా మహిళలకు కూడా రాజకీయ పార్టీలు ప్రోత్సహించాలి మహిళలను ప్రోత్సహిస్తే పురుషుల కంటే సమర్థవంతంగా విధులు నిర్వహించగలరు.

నవ తెలంగాణ రిపోర్టర్ : మీ కుటుంబం గురించి ?

తహశీల్దార్ : నాకు ఇద్దరు పిల్లలు నా కుమారుడు రాహుల్ రెడ్డి, అమెరికాలో ఎమ్మెస్ పూర్తి అయ్యి హెచ్‌బివీసాతో డెల్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. నా కుమార్తె వర్షా రెడ్డి చలిమెడ మెడికల్ కాలేజ్ కరీంనగర్లో ఎంబిబిఎస్ హౌస్ సర్జన్ చేస్తుంది. మావారు ప్రత్యేక ఫార్మసీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు.

నవ తెలంగాణ రిపోర్టర్ : రెవెన్యూ డిపార్ట్మెంట్లో మహిళల ప్రాధాన్యం ఎలా ఉంది.

తహశీల్దార్ : రెవెన్యూ డిపార్ట్మెంట్లో మహిళలకు తగిన ప్రాధాన్యత ఉంది మన జిల్లా హనంకొండ కలెక్టర్ గారు అడిషనల్ కలెక్టర్ మహిళామణులే. అదేవిధంగా మూడు మండలాల తహశీల్దారులుగా కలెక్టర్ గారి కార్యాలయం ముందు సూపరింటెండెంట్ గా మహిళలు విధులు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. మా డిపార్ట్మెంటు మహిళల పట్ల ఎటువంటి వివక్ష లేదు. రెవెన్యూ యూనియన్ లో కూడా మహిళకు తగిన ప్రాధాన్యత ఉంది.

నవతెలంగాణరిపోర్టర్ : మహిళలకు మీరిచ్చే సందేశం.

తహశీల్దార్ : ప్రతి మహిళ తనను తాను తక్కువ అనుకోకుండా తనలోని శక్తి సామర్థ్యాలను గురించి క్రమశిక్షణ పట్టుదలతో ముందుకుసాగాలి. తాను కరుగుతూ లోకానికి వెలుగునిచ్చే క్రొవ్వొత్తి లాగా కాకుండా తాను వెలుగుతూ తనచుట్టూ వెలుగులు పంచే దీపం లాగా ఇతర మహిళలకు కూడా చేయూతనివ్వాలి.

మహిళలు ప్రతీ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ కౌన్సిలర్ తోటకూరి రాజమణి



నవతెలంగాణ-వర్ధన్నపేట

మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని సమాజంలో తమ ప్రతిభనుకనపరిచి గుర్తింపు పొందాలని కొత్తపేట వార్డు కౌన్సిలర్ తోటకూరి రాజమణి అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా మాట్లాడుతూ మహిళా ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన మహిళలకు పూర్తి స్వేచ్ఛనిచ్చి సమాజ శ్రేయస్ కోసం పట్టుదలతో పని చేసి గుర్తింపు పొందే విధంగా అధికారులు సమాజం ప్రోత్సహించాలని కోరారు. సమాజంలో పురుషులతో సమానంగాతల్లిదండ్రులు చిన్ననాటి నుండి ప్రోత్సహించాల న్నారు. విద్యార్థిదశలో ఆడపిల్లలకు చిన్నచూపు చూడకుండా వారికి మక్కువ ఉన్న రంగా లలో వారిని ఎప్పుడు వస్తాయి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుందని అన్నారు. స్త్రీలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణిస్తూ తమ యొక్క ప్రతిభను కనబరిచి దేశప్రగతిలో తమదైన ముద్ర వేసుకోవాలని వర్ధన్నపేట మున్సిపల్ వార్డు కౌన్సిలర్ తోటకూరి రాజమణి సూచించారు. పట్టుదల కలిగి పనిచేసే మహిళలకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. మహిళలు ప్రభుత్వంలో పని చేసే అన్ని సంస్థలలో పురుషులతో సమానంగా స్త్రీలు ఉన్నారని అన్నారు. పురుషులకు దీటుగా పనిచేస్తూ సమాజ శ్రేయస్ కోసం పాటుపడుతున్నారని తెలిపారు.

మహిళల శ్రమను గుర్తించాలి

పింగిలి మహిళల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కవిత



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సుమారు వంద సంవత్సరాల క్రితం ఎనిమిది గంటలు పని, సమాన వేతనం, ఓటుహక్కు మొదలైన డిమాండ్ల కోసం శ్రామిక మహిళలు పోరాటాలు చేశారన్నారు దానికి గుర్తుగా 'మార్చి 8' అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిం దన్నారు. మహిళలశ్రమను గుర్తించాలి క్రమబద్ధీకరించాలి అని ఒక మహిళ తల్లిగా, చెల్లిగా, అక్కగా భార్యగా, అన్నీ బాధ్యతలను చేపడుతూ ఉద్యోగం చేస్తూ సమాజంలో ఎంతో అభివృద్ధి కనబరుచుతుం దన్నారు. ప్రతి రోజు దేశంలో ఏదో ఒక మూల మహిళ లపై అత్యాచారం, హింస, యాసిడ్ దాడులు, హత్యలు జరుగుతున్నా అని నిర్భయ సంఘ టన జరిగిన నేపథ్యంలో మహిళలపై హింసను అరికట్టడానికి జస్టిస్ వర్మ చైర్మన్ గా ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసిం దన్నారు. చట్టాల్లో మార్పులు చేయాలని పబ్లిక్ ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించే సంస్థా గత చర్యలను చేపట్టాలని కమిటీ సూచించిం దన్నారు కాని చర్యలు తీసుకోక పోవడం అన్యాయం అని ఈ నేపథ్యంలో 'మార్చి 8 నీ అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని మహిళ లా హక్కుల సాధన కోసం పోరాట దినంగా నిర్వహించు కుందాం అని సమానత్వం, శ్రమకు తగిన గుర్తింపునుసాధించుకుందాం అని అన్నారు.







మహిళలు పోటీ తత్వంతో

ముందుకు సాగాలి

- సోమలగడ్డ సర్పంచ్ మంగ ఎలేంద్ర

నవతెలంగాణ-గోవిందరావుపేట

మహిళలు పోటీ తత్వంతో ప్రతి రంగంలోనూ ముందుకు సాగాలని సోమలగడ్డ సర్పంచ్ మంగ ఎలేంద్ర అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం సర్పంచ్ ఏలేంద్ర నవ తెలంగాణతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న మహిళలు మరింత అక్షరాస్యతను సాధించి ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలని సూచించారు.పల్లెల్లో చదువుకొని చదువు రాని మహిళలను గుర్తించి వారి అక్షరాస్యతపై అవగాహన పెంచేందుకు ప్రభుత్వము మహిళా సంఘాలు స్వచ్ఛంద సేవా సంస్థలు కృషి చేయాలని సూచించారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు కొందరు సంతకాలకు మాత్రమే పరిమితం కాగా మరి కొందరు వేలిముద్రలు వేస్తున్నారని వీరిని గుర్తించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం మహిళలు పురుషులతో పాటుగా దీటుగా వ్యవసాయ రంగంలో కొనసాగుతూ కుటుంబ ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు అవుతున్నారు. అక్షరాస్యతతో మహిళలు బాల్యం విద్యార్థి దశ భర్త పిల్లలు కుటుంబం తదితర సమస్యలపై అవగాహన పెంచుకోగలుగుతారు. ఒక కుటుంబం బాగుంది అంటే ఆ కుటుంబంలో ఆ ఇంటి ఇల్లాలు పాత్ర చాలా కీలకమైనదిగా గుర్తించాలి. ప్రతి కుటుంబంలోనూ ఆర్థిక సమస్యలు కుటుంబ సభ్యుల ఆరోగ్య స్థితిగతులపై గృహిణి మాత్రమే చెక్క పెట్టగలదు. పల్లెల్లో కూడా ఇప్పుడున్న పరిస్థితుల్లో మహిళలు ప్రతి రంగంలోనూ పోటీ పడుతూ కీలకంగా రాణిస్తున్నారు పరిపాలన తదితర అంశాల్లో కూడా మహిళ ప్రజా ప్రతినిధులు చక్కగా రాణిస్తూ గ్రామాలు గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నాయి. పరిపాలన విషయంలో తామేమి తక్కువ కాదన్నట్టుగా మహిళ ప్రజా ప్రతినిధులు నిత్యం శ్రమిస్తూ అభివృద్ధి పథంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ముందు ముందు గ్రామీణ ప్రాంతాల్లో మొదలుకొని అంతర్జాతీయస్థాయిలో అన్ని రంగాల్లో మహిళలు అద్భుతంగా రాణించాలని ఆశిస్తున్నానని తెలిపారు.

మహిళలు తలిస్తే ఏదైనా సాధిస్తారు...

సేవాసమితి మాజీ సెక్రటరి, ముదిరాజ్ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు బడే పుష్పలత



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

మహిళ ఆదిపరాశక్తి. తాను అనుకుంటే ఏదైనా సాధించగల సత్తా ఉన్న వ్యక్తి. సమాజంలో మహిళ పాత్ర చాలా విలువైనది. అందుకే మహిళల ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో అనేక ఉపాధి కార్యక్రమాలు చేపట్టాం.' అనిసేవాసమితి మాజీ సెక్రటరి, ముదిరాజ్ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు బడే పుష్పలత నవతెలంగాణ ముఖాముఖితో వెల్లడించారు. వవరాలు ఆమె మాటల్లోనే...

సింగరేణి సేవా సమితి ఎప్పుడు ప్రారంభమైంది? మీరందిస్తున్న సేవలు, చేపట్టిన కార్యక్రమాలు ?

భూపాలపల్లి ఏరియాలో 2007 వ సంవత్సరంలో సేవా సమితి కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. 2018 నుండి 2022 వరకు నాలుగు సంవత్సరాలు సేవా సెక్రటరీగా సేవలందించాను. మహిళల ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో అనేక ఉపాధి కార్యక్రమాలను, గైర్హాజరు ఉద్యోగుల కోసం కౌన్సిలింగ్ కార్యక్రమాల లాంటివి చేపట్టడం జరిగింది.

గనులలో పని చేస్తున్న వారి భద్రత , రక్షణ ఎలా ?

సింగరేణి యాజమాన్యం గనులలో భద్రతాపరంగా చేపడుతున్న కార్యక్రమాలు సంతృప్తికరంగానే ఉన్నాయి. కానీ భార్యామణులు భర్తలను విధులకు ఒక గంట ముందుగానే పంపిస్తే ఆదరాబాదరా లేకుండా, రోడ్డు యాక్సిడెంట్లు కాకుండా ఉంటాయి. అలాగే చిరునవ్వుతో, మంచి మాటలు చెప్పి సాగనంపాలి.

మహిళలకు శిక్షణా తరగతులు, ఉపాధి కల్పన ఎలా?

నా హయాంలో సుమారు 800 మందికి టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్, డ్రైవింగ్ శిక్షణ తదితర కోర్సులలో శిక్షణ తరగతులు నిర్వహించాం. ఇప్పటివరకు వేలాదిమంది శిక్షణ పొందారు. దానిలో ఎక్కువ శాతం మంది ఇళ్లలోనే స్వయంగా వారి కోసం మాత్రమే నేర్చుకున్న శిక్షణను ఉపయోగించుకుంటుండగా, సుమారు 200 మంది టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్ తదితర కోర్సుల్లో శిక్షణ పొంది ఉపాధి పొందుతున్నారు. సమస్యలంటూ మా దృష్టికి ఏమీ రాలేదు కానీ, శిక్షణ పొంది సర్టిఫికెట్లు పొందిన మహిళలు యూనిట్ల స్థాపనకు ఆర్థికంగా బ్యాంకు లోన్లు కావాలని కోరగా, మేము అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అనేకమంది మహిళలు సేవా సమితి ద్వారా ఆర్థిక పరిపుష్టి పొందుతుంటే ఎంతో సంతృప్తికరంగా ఉంది. సేవా సమితి ద్వారా సాధారణ టైలరింగ్, మగ్గం వర్క్ లాంటివే కాకుండా ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ వంటి అధునాతన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాము.

అమ్మాయిల కోసం మీరు చేపట్టిన సేవలు?

ప్రత్యేకించి అమ్మాయిల కోసం ఎటువంటి కార్యక్రమాలు చేపట్టలేదు, రానున్న రోజుల్లో వారికి చదువు రీత్యా, ఉద్యోగరీత్యా, అవకాశాల రిత్యా మోటివేషనల్, కౌన్సిలింగ్ కార్యక్రమాలు చేపట్టాలని ఉంది.

సేవా సమితిలో మార్పులు చేర్పులు కోరుకుంటున్నారా?

అవును. గతంలో మాదిరి సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో తయారైన వస్తువులు స్టాల్స్ ద్వారా ఏ ఏరియా లోనైనా అమ్ముకునే అవకాశం, అన్ని ఏరియాలో సేవా సమితి సభ్యులకు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహించాలి.

మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై మీ స్పందన?

ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నా, వారి పట్ల అరాచకాలు మాత్రం నానాటికి పెరిగిపోతున్నాయి. కాబట్టి మహిళలు ఎవరికి వారే స్వయంగా అప్రమత్తంగా ఉండడం, మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవడం, సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వాలు, పోలీసులు అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకోవాలి.

సింగరేణి ఉద్యోగులకు, వారి భార్యలకు మధ్య ఏమైనా సమస్యలు తలెత్తితే ?

రకరకాల సమస్యలు మా దృష్టికి వచ్చాయి. వాటిని మా శక్తి మేరకు అధికారుల సహాయంతో పరిష్కరించగలిగాము. కొందరికి కౌన్సిలింగ్ లాంటి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మీరిచ్చే సందేశం?

ఆడది ఆదిపరాశక్తి. తాను అనుకుంటే ఏదైనా సాధించగల సత్తా ఉన్న వ్యక్తి. సమాజంలో మహిళ పాత్ర చాలా విలువైనది. మహిళ ఏ రంగంలో, ఏ స్థాయిలో ఉన్న మొదటిగా తన కుటుంబానికి ప్రాధాన్యత నిచ్చి, చక్కదిద్దుకొని, నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు కనుక తల్లిగా వారికి మంచి బుద్ధులు నేర్పి తద్వారా సమాజాన్ని చైతన్యపరిచి సమ సమాజ స్థాపనకు తోడ్పడాలి.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...

జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా మహిళలకు భరోసా...
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి



నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏక కాలంలో మూడు జిల్లాలో అధికార ప్రజాప్రతినిధిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వరంగల్ జిల్లాలో జిల్లాలో శాయంపేట మండల జడ్పీటీసీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బీఆర్ఎస్ అధ్యక్షురాలుగా ఏకకాలంలో అధికార ప్రతినిధిగా సేవలందిస్తూ ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్రం లోనే అరుదైన అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. అధికార పార్టీ తరుపున సేవలం దిస్తూనే మరొకవైపు మారథాన్ క్రీడాకారిణిగా పరుగెడుతూ యువతకు స్ఫూర్తిగా, మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆమె జెడ్పీచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి. మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె 'నవ తెలంగాణ వఖాముఖితో మాట్లాడారు.

నవతెలంగాణ : మీ రాజకీయ జీవితం....

గండ్ర జ్యోతి : నా రాజకీయ జీవితం 2004 లోనే వరంగల్ మున్సిపల్ కార్పొరేటర్‌గా గెలుపొంది అనతి కాలంలో కింది స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నా భర్త ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రోత్సాహంతో రాజకీయంగా అంచలంచలుగా ఎదిగాను. వరంగల్ రూరల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్‌గా ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగుతుండడం సంతోషకరమైన విషయం.

మహిళలకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు..

పూర్వం లాగా కాకుండా ఇప్పుడు పురుషులతో సమానంగా మహిళలు అన్ని హక్కులు కలిగి ఉన్నారు. విద్య, వైద్య రాజకీయ రంగాల్లో 50శాతం మహిళలే కొనసాగుతున్నారు. మహిళా సంఘాల ద్వారా కుట్టు మిషన్లు ఏర్పాటు చేసుకోవాలి. పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం తరఫున ఆర్థికంగా రుణం పొంది జీవితంలో ముందుకు సాగాలి. కొంత మంది ఒత్తిడికి లోనవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తున్నాము. కానీ ఇలాంటి చర్యలకు తావివ్వకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా ఆలోచించి అన్ని రంగాలలో ముందుండాలి.

మహిళలకు చేసిన కార్యక్రమాలు ఏంటి

మా మామగారు గండ్ర మోహన్ రెడ్డి పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ నియమాకాల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో సుమారు 2000 మందికి ఎస్సై కానిస్టేబుల్ గ్రూపు 1, గ్రూప్ 2 అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. ఇందులో 800 మంది మహిళలు ఈ శిక్షణలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు. దీని ద్వారా ఉద్యోగాలు సంపాదించుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి లైసెన్సులు కూడా అందించడం జరిగింది. అంతేకాకుండా మహిళలకు కోలాటాల పోటీలు నిర్వహిస్తున్నాం.

వెంకటేశ్వర ఆలయం నిర్మాణానికి కారణాలేంటి..

మూడు సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెనకాల ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ప్రోత్సాహంతో కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం చేపటాం. జూన్ 24 2022న ప్రారంభమైన ఆలయం నిర్మాణానికి తిరుపతి నుండి శిల్పాలు తీసుకొచ్చాం. తిరుపతి చెందిన శిల్పులచే ఈ నిర్మాణం కొనసాగుతుంది. నిర్మాణం ప్రారంభమైన నాటి నుండి పూర్తి అయ్యేవరకు భోజనం చేయకుండా ఉడికిన ఆహారం తీసుకోకుండా పండ్లు, రసాలతో ఉపవాస దీక్ష చేస్తున్నాను. మే లేదా జూన్‌లో ఆలయం ప్రారంభానికి సిద్ధం కానుంది.

పార్టీ అభివృద్ధికి ఏం చేస్తున్నారు..

జిల్లా నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు వెళ్తూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తా. ఇప్పటికే గ్రామ స్థాయిలో పార్టీ బలంగా ఉంది. అయినా గ్రామగ్రామాన పర్యటించి బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై చిన్నచిన్న సమస్యలు ఏమైనా ఉంటే తొలగించేం దుకు ప్రయత్నిస్తా. పార్టీ కోసం పని చేసే కార్యక ర్తలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తూ ఎంకరేజ్ చేస్తా. వరంగల్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా పని చేస్తున్నప్పటికీ ఇక్కడి ప్రజలకు కూడా గడిచిన మూడేళ్లుగా అందుబాటులో ఉంటున్నా. ప్రభుత్వ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం ముఖ్యమంత్రి చంద్రశేఖర్రావు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలను ప్రవేశపెడుతున్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

రానున్న ఎన్నికలు ఎలా ఉండబోతున్నాయి

తెలంగాణలో గడిచిన 8 ఏళ్లలో ఏ ఎన్నికలు వచ్చినా ప్రభుత్వ పథకాలే టీఆర్ఎస్ ను గెలిపిస్తున్నాయి. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుల సహ కారం, సూచనలు, సలహాలతో బీఆర్ఎస్ పథ కాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లి, ఏ ఎన్నికలు వచ్చినా గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తా. గత నెల 23న మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. దీంతో బీఆర్ఎస్‌లో మరింత ఉత్సాహం నెలకొంది.

వడ్డీ లేని రుణాలు మంజూరయ్యాయా ?

నేడు మహిళా దినోత్సవం సందర్భంగా ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం కానుక ఇచ్చింది. గత రెండు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా 750 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల నిధులు చేసింది. పురపాలికల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల కోసం రూ.250 కోట్లు వడ్డీ లేని రుణాల నిధులు, మరో రూ.500 కోట్లు గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలకు విడుదల చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు.






ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రాఘవపూర్ గ్రామంలో హోలీ పండుగ రోజున శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం మంగళవారం శ్రీ వెంకటేశ్వర సేల్స్ కార్ప్ కంపెనీ ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ, సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ కార్యక్రమానికైనా ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై కుల మతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలని అన్నారు. అనంతరం ఎస్వీఎస్సీ కంపెనీ యజమానులు కంది జితేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, ఎస్వీఎస్సీ కంపెనీ మేనేజర్ చల్ల జితేందర్ రెడ్డి, సర్పంచులు నందికొండ శోభ మహిపాల్ రెడ్డి, నల్లబెల్లి రమ రవీందర్, చింతలపల్లి విజయ స్వామి రావు, అడగాని లతా రామారావు, పొలాల సరోత్తమ్ రెడ్డి, గునిగంటి మహేందర్, పండుగ శ్రీనివాస్, ఉద్దేమారి మహేష్, ఎంపిటిసి సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
బుధవారం 08 మార్చి 2023





ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో హోలీ సంబరాలు

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్‌కుమార్, కమాండంట్ సదా నందం, జిల్లాలోని పోలీసు అధికారులు పాల్గొని సందడి చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. డిసిఆర్బి డీఎస్పి సుభాష్ బాబు, సీఐ ములుగు రంజిత్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఆర్ఐ స్వామి, ఆర్ఐ కిరణ్, ఎస్ఐ ములుగు ఓంకార్ యాదవ్, వెంకటాపూర్ ఎస్ఐ తాజుద్దీన్, తాడ్వాయి ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోల్‌బెల్ట్‌లో హోలీ సంబురాలు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని కాలనీలలో సంబురాలు అంబరాన్నంటాయి. ప్రత్యేకించి యువత రంగులు పూసుకుంటూ మిత్రులను ఒకరినొకరు కలుసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. సుభాష్ కాలనీలోని సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులంతా కలిసి ఆనంద డోలికలో మునిగిపోయారు.


ఉమ్మడి వరంగల్‌లో

మంత్రి కేటీఆర్ వరుస పర్యటనలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ వరుస పర్యటనలు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల హన్మకొండ, భూపాలపల్లి జిల్లాల్లో ఆయన వరుసగా పర్యటించారు. తాజాగా బుధవారం వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏనుగల్‌లో, మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలో బుధవారం మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు. హన్మకొండ జిల్లాలో హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం వేలేరు మండలం సోడాశపల్లిలో పర్యటించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇదే క్రమంలో భూపాలపల్లి నియోజకవర్గంలోనూ పర్యటించారు. తాజాగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట, మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ వరాలు ప్రకటించిన విషయం విదితమే. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మంత్రి కేటీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో పర్యటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రి కేటీఆర్ వరుస పర్యటనలు చర్చనీయాంశంగా మారాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వరుసగా పర్యటిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. బహిరంగసభల్లో మంత్రి కేటీఆర్ ఆయా నియోజకవర్గాలకు వరాలు ప్రకటిస్తున్నారు. మంత్రి కేటీఆర్‌కు పర్యటనల్లో సీఎంస్థాయి భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ లభిస్తుండడం గమనార్హం. తొలుత హన్మకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్‌లో మంత్రి కేటీఆర్



పర్యటించారు. జనవరి 30వ తేదీన బిజెపి నేత, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సొంత మండలం కమలాపూర్‌లో మంత్రి కేటీఆర్ పర్యటించారు. కమలాపూర్‌లో మంత్రి కేటీఆర్‌కు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రూ.49 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఫిబ్రవరి 23వ తేదీన భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.297.32 కోట్ల అంచనా వ్యయంతో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ బహిరంగసభల్లో ప్రసంగించారు. బహిరంగసభల్లో విపక్షాలపై ప్రధానంగా బిజెపి, కాంగ్రెస్‌పై విమర్శలు సంధించారు. తాజాగా హన్మకొండ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం వేలేరు మండలంలోని సోడాశపల్లిలో మంత్రి కేటీఆర్ పర్యటించారు. ఈ పర్యటనలో రూ.150 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్వగ్రామం సోడాశపల్లిలో భారీ బహిరంగసభను ఏర్పాటు చేశారు. ఈ సభ ఎమ్మెల్యే డాక్టర్ టి. రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిల బలప్రదర్శనకు వేదికగా మారింది.

వరాలు ప్రకటిస్తున్న మంత్రి కేటీఆర్

మంత్రి కేటీఆర్ పర్యటనలన్నీ సీఎం స్థాయిలో జరుగుతుండడం గమనార్హం. మంత్రి పాల్గొనే బహిరంగసభల్లో ఆయన స్వయంగా ఆయా నియోజకవర్గాలకు వరాలు ప్రకటిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు వేదికపై తమ డిమాండ్లను వివరించడం, మంత్రి కేటీఆర్ మంజూరు చేయడం కాకతాళీయంగా మారింది. కమలాపూర్, భూపాలపల్లి, సోడాశపల్లిలో జరిగిన బహిరంగసభల్లో మంత్రి కేటీఆర్ స్వయంగా వరాలు ప్రకటించడం గమనార్హం.

ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఎమ్మెల్యేలు

మంత్రి కేటీఆర్ పర్యటనలను విజయవంతం చేయడం ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. కమలాపూర్‌లో మంత్రి కేటీఆర్ పర్యటనకు పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు జన సమీకరణ చేశారు. సోడాశపల్లిలో ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యలు పోటాపోటీగా జన సమీకరణ చేశారు. పెద్ద ఎత్తున బహిరంగసభను విజయవంతం చేశారు. భూపాలపల్లిలోనూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ రూరల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారు.

నేడు వర్ధన్నపేట, పాలకుర్తిలో..

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో బుధవారం మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు. పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. పాలకుర్తి నియోజకవర్గం మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు మున్సిపాల్టీలోనూ మంత్రి కేటీఆర్ పర్యటిస్తారు. ఈ సందర్భంగా జరుగనున్న బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తారు. వర్ధన్నపేట పర్వతగిరి మండలం ఏనుగల్‌లో ఎమ్మెల్యే అరూరి రమేష్, తొర్రూరులో జరిగే బహిరంగసభ విజయవంతానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

నాసిక్ ఫౌండేషన్‌కు అండగా ఉంటానని ఎమ్మెల్సీ కవిత హామీ

నవతెలంగాణ-బచ్చన్నపేట



యువ నాయకురాలు, ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మంగళ వారం వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మారెప్పతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. వాస్విక్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి వివరిం చారు. అనంతరం బీఆర్ఎస్ ద్వారా దేశ వ్యాప్తంగా చేపట్టబోతున్న కార్యక్రమాల గురించి, పలు రాజకీయ అంశాల గురించి చర్చించారు. అనంతరం వాస్విక్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాల గురించి తెలు సుకున్న కవితక్క సంతోషం వ్యక్తం చేశారు. ఫౌండేషన్‌ను అభినందిస్తూనే తన నుంచి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా చేస్తామని హామినిచ్చారు.

మహిళా దినోత్సవాన్ని దిగ్విజయం చేయాలి

జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్


మహిళా దినోత్సవాన్ని దిగ్విజయం చేయాలని జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఎమ్మెల్యే రాజయ్య ఆదేశానుసారం ఎంపీపీ కందుల రేఖ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మహిళలకు పెద్దపీట వేస్తూ, ఆర్థిక స్వావలంబనకై పలు పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. వడ్డీ లేని రుణాలు అందిస్తున్న ఘనత ఏకైక ప్రభుత్వమని దేశంలోనే ఎక్కడా లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు మహారాణులని, మహిళల అభ్యున్నతి కోసం పలు పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఆడబిడ్డలకు పెద్దన్నగా, మనసున్న మహారాజుగా సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో సహకారం అందిస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందడుగు వేస్తున్నారని అన్నారు. మొత్తంగా 5వేల మంది మహిళలు పాల్గొనే, ఈకార్యక్రమం అధికారికంగా రేపు నియోజక వర్గ కేంద్రంలో జరిగే మహిళా దినోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డీఆర్డీఓ రాం రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహాదేవపూర్

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం పలిమెల మండలం లోని బూర్గుగూడెం గ్రామంలో మట్టి అరుణ్ కుమార్ స్మారకార్థం పలిమేల ఎంపీపీ కుర్సం బుచ్చక్క ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశ్శారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలి క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. యువకులు ఏదో ఒక ఆట నేర్చుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. మారుతున్న జీవన విధానం లో క్రీడలు చాలా అవసరం అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజం అని, క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, పలిమెల మండల అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న, మండల యూత్ అధ్యక్షులు దండెర రాజేందర్, జిల్లా కార్యదర్శులు రామ్మోహన్‌రావు గుండెమేన వెంకటస్వామి, రెండు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



'మండె మెలుగు'తో నాగులమ్మ జాతర ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని రాజుపేట(లక్ష్మీనర్సాపురం) శ్రీనాగులమ్మ జాతర మంగళవారం 'మండె మెలుగు' కార్యక్రమంతో ప్రారంభమైంది. ఆలయ వ్యవ స్థాపక ట్రస్టీ బాడిశ రామకష్ణ స్వామీజీ, ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, నాగ నవీన్, కొమరం ధనలక్ష్మీ, కొమరం గాయత్రీల ఆధ్వర్యంలో వడ్డెలు, గ్రామ కుల పెద్దలు తెల్లవారుజాము నుండే ఆలయప్రాంగణంలో ఉన్న ఘడికా మారాజు, పగిడిద్దరాజు, సమ్మక్క-సారలమ్మ, గోవింద రాజు, ఎర్రమ్మ, పోతురాజు, నాగులమ్మ గద్దెలను గోదావరి జలాలతో శుద్ధి చేసి అభిషేకం నిర్వహించారు. నాగులమ్మ అమ్మవారి ఆభరణాలను, అడారాలను, గజ్జెలను గోదావరి జలాలతో శుద్ధి చేసి అలంకరణ చేశారు. గ్రామ ముత్యాలమ్మ పోశమ్మ, దుర్గమ్మ, భూదేవి ఆలయాల్లో ఆదివాసీ సాంప్రదాయం డోలు వాయిద్యాలు పోతురాజులు, శివసత్తుల విన్యాసాలతో ఊరేగుతూ పూజలు చేశారు. అనంతరం నాగులమ్మ ప్రధాన ఆలయంలో మండె మెలిగే కార్యక్రమా న్ని గిరిజన పూజారులు, వడ్డెలు మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, సోడి శ్రీను, ఈసం సమ్మక్క, ఈసం రామనాథం, బాడిశ దేవిక, కట్టం సమ్మక్క, మోయిబోయిన శివ, సోడి శివనాగేశ్వరి, చౌళం భవాని, మడకం సుప్రజ, కుర్సం హేమలత, కారం రమాదేవి, మడకం సుప్రజ, పేరంటాల్లు కుర్సం సీతక్క, కొర్స సమ్మక్క, కారం సుభలక్ష్మి, కుల పెద్దలు కుర్సం విష్ణుమూర్తి, కొమరం మాధవరావు, కొర్స నర్సింగరావు, మడకం రాజేశ్వర రావు, శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి : బీసీ సంక్షేమ సంఘం

నవతెలంగాణ-మల్హర్‌రావు

జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులదరికి ఇంటి స్థలాలను, ఇంటినిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు . గ్రామీణ పట్టణ ప్రజలు, కుల సంఘాల ఉద్యమాలను ప్రపంచానికి తెలియజేస్తున్న జర్నలిస్టుల డిమాండ్లు నెరవేర్చాలనానరు. స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ అనేక హామీలిచ్చి నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. తెలంగాణ జర్నలిస్టులందరికీ కార్పొరేట్ ప్రైవేట్ హాస్పిటల్‌లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించాలన్నారు. ప్రమాద బీమా, ఆరోగ్య బీమా రూ.10లక్షలు ప్రకటించాలన్నారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ పింఛన్ నెలకు రూ.5000 మంజూరు చేయాలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీలలో 20శాతం జర్నలిస్టు కుటుంబాల పేద విద్యార్థులను ఉచితంగా తీసుకోవాలన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.

వైవీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య
- గోపాలగిరిలో వైవీ స్థూపం ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి యనమాల వెంకటయ్య(వైవీ) ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని గోపాలగిరి గ్రామంలో అమరజీవి వై వెంకటయ్య ప్రథమ వర్థంతి సందర్భంగా వైవీ స్థూపాన్ని నాగయ్య ఆవిష్కరించారు. అనంతరం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ అధ్యక్షతన జరిగిన ప్రథమ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. యనమల వెంకటయ్య విద్యార్థి దశనుండే వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితుడై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం లో చేరారన్నారు. నాటి నుండి తుది శ్వాస వరకు సీపీఐ(ఎం)లో పనిచేస్తూ పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రజల సంక్షేమమే ముఖ్యంగా నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు పోరాడిన ఆదర్శ కమ్యూనిస్టుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పేరు తెచ్చుకున్న మంచి నాయకుడని అన్నారు. వైవీ వంటి ఎందరో మహానుభావుల స్ఫూర్తితో మతతత్వ పార్టీ బీజేపీపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి వ్యక్తి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి ఎనిమిదేండ్లు కావస్తున్నా పైసా జమ చేయలేదన్నారు. దేశంలో పేదరికం పెరిగిపోయిందే తప్ప బీజేపీ వల్ల ఒరిగిందేమీ లేదన్నారు. దేశంలో మతతత్వ బీజేపీని ఓడించాలంటే వామపక్ష పార్టీలన్నీ ఏకమైతే కేరళ రాష్ట్రం లాగా అన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలు ఆధార్ లింకు చేసుకోవాలని మాయమాటలు చెబుతూ ఉపాధిహామీ పథకానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. వ్యవసాయ, రైతు, కార్మిక, కూలీ మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి దేశ సంపదనంతా సంపన్న వర్గాలకే కట్టబెడుతోందన్నారు. ఒకే ఓటు ఒకే నినాదం అని చెబుతున్న బీజేపీ ప్రభుత్వం ఒకే కులం అని చెప్పే దమ్ము మోడీ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ఈ ప్రథమ వర్ధంతి సభలో గోపాలగిరి గ్రామ సర్పంచ్ ధర్మారపు శ్రీనివాస్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ మెంబర్ తమ్మెర విశ్వేశ్వర్‌రావు, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద రావు, రైతుబంధు సమితి సభ్యులు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు సూర్దపు సోమయ్య, శెట్టి వెంకన్న, ఆంగోత్ వెంకన్న, కందునూరి శ్రీనివాస్, బొల్లం అశోక్, సీపీఐ(ఎం) మండల నాయకులు, కేవీపీఎస్ జిల్లా నాయకులు వైవీ ఆప్త మిత్రులు వల్లపు మల్లయ్య, పసులాది వెంకన్న, ప్రజానాట్యమండలి కళాకారులు, ముఖ్య నాయకులు, వైవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలో సీపీఐ(ఎం)ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు, వ్యకాస జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి అమరుడైన వై వెంకటయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీ నిర్మాణం, ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ కార్మికుల కోసం, భూమి, భుక్తి , విముక్తి కోసం, పేదల హక్కుల కోసం తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుడన్నారు. జల్లే జయరాజ్, గొడిశాల వెంకన్న, నీరుటి జలేందర్, ఎండీ పాషా, పిపుల్లారెడ్డి, నూకల లక్ష్మణ్, భూక్యా నెహ్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వైన్‌షాప్ దగ్ధం.. రూ. 10 లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం చెల్పూర్ గ్రామ శివారు సింగరేణి 1000 క్వార్టర్స్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ వైన్ షాప్‌లో మంగళవారం తెల్లవారుజామున విద్యుద్ఘాతంతో పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు గండి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం రాత్రి వైన్ షాపును మూసి యజమాని రమేష్ ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో మంగళవారం షార్ట్ సర్క్యూట్ జరిగి వైన్ షాపు తగలబడడంతో స్థానికులు గుర్తించి బాధితులకు ఫోన్‌లో చెప్పారు. హుటాహుటినా వారు షాపు వద్దకు వచ్చి చూడగా రెండు ఫ్రిడ్జిలు, పెద్ద కౌంటర్, బీర్లు, మందు బాటిళ్లు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు రూ.10 లక్షల నష్టం వాటిల్లిందని, తనను ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

కన్నుల పండుగగా శ్రీవెంకటేశ్వరస్వామి తిరుకల్యాణం

నవతెలంగాణ-వెంకటాపురం







శ్రీ పద్మావతీ , శ్రీ అలివేలుమంగ, శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుకళ్యాణం మంగళవారం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలోని కల్యాణ మండపంలో వేదపండితులు, ఆలయ అనువంశిక ధర్మకర్త రాజా రాఘవ రంగరాజు, ఆలయ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది. పక్కనే ఉన్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంతోపాటు పక్క జిల్లాలనుంచి సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారి సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో విద్యుత్ దీపాల వెలుగులో వెంకటాపురం ప్రత్యేక ఆకర్షణ సంతరించుకుంది. 5 రోజుల పాటు జరిగే ఈ కల్యాణ మహెూత్సవ కార్యక్రమంలో రోడ్లకు ఇరు వైపుల ఏర్పాటు చేసిన వ్యాపార సముదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాత్రి పూట వుండే ప్రజల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

సత్యసాయి సేవా భక్తుల సేవలు

మండల కేంద్రంలో మంగళవారం జరిగిన వెంకటేశ్వర స్వామి వారి తిరుకళ్యాణ మహెూత్సవం లో బహుభలేంద్రుని వెంకటరామారావు ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి సేవా భక్తులు కళ్యాణ మహెూత్సవానికి వచ్చే వారికోసం మంచి నీటి ని అందించారు.

బీఆర్ఎస్ అధ్వర్యంలో...

కళ్యాణం సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలకు మంచినీటి బాటిల్స్, లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందజేశారు. నుగూరు మార్కెట్ కమిటీ అధ్యక్షులు బోదె బోయిన బుచ్చయ్య, జడ్పీటీసీ పాయం రమణ, అలుబాక సర్పంచ్ ఆదిలక్ష్మి, మండల అధ్యక్షులు గంప రాంబాబు,అధికార ప్రతినిధి దర్రా దామోదర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీనివాసరెడ్డి దంపతుల పూజలు

మండల కేంద్రంలో మంగళవారం జరిగిన శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం కార్యక్రమంలో స్థానికులు సుప్రీంకోర్టు, హై కోర్టు న్యాయవాది శ్రీనివాస రెడ్డి, రాజ రాజేశ్వరి దంపతులు స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తమ కుటుంబం ఎంతో సేవ చేసిందన్నారు. తన వంతుగా ఆలయ గాలి గోపురం నిర్మాణం చేపట్టా మని తెలిపారు. దానికి సుమారు రూ.35 లక్షలకు పైగా ఖర్చు చేసినట్లు వివరించారు.ఆ లయ అభివద్ధి కి రూ.5 కోట్లు కేటాయింపు చేయాలని మంత్రి కిషన్ రెడ్డి ద్వారా ప్రధానమంత్రికి లేఖ పంపినట్లు తెలిపారు. నిధులు మంజూరు కోంస కృషి కషి చేస్తా మని హామీ ఇచ్చినట్లు వివరించారు.



గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య


నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ. 45 లక్షలు, సీడీపి నిధులు రూ.12 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన తోపాటు గ్రామాలను అన్ని రంగాల్లో అభివద్ధి చేసేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సీఈస రోడ్ల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు , ప్రజా ప్రతినిధులకు సూచించారు. ప్రతీ పనిని కూడా మార్చి 31లోపు పూర్తి చేయడమే కాకుండా అందుకు సంబంధించిన ఎంబి రికార్డు చేయించుకున్నట్లయితే జూన్ నెల వరకు డబ్బులు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, వార్డు సభ్యులు, మండల ముఖ్య నాయకులు, గ్రామస్తులు, సంబంధిత శాఖలఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం అంబటిపల్లి గ్రామంలోమంగళవారం సాయంత్రం మహాదేవపూర్ ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టులు గ్రామాల్లో సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడారు. అభివృద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామంలోగంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించొద్దని, నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పురుగుల మందు తాగి ఇద్దరు మహిళల ఆత్మహత్య..

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ఇద్దరు మహిళలు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం మండలం లో ని గంగారం గ్రామ పంచాయతీ పరిధి భూపతిపూర్ గ్రామ సమీపంలో ఉన్న గొత్తి కోయగూడెంకు చెందిన పూనెం దేవి(22), పోడెం(కల్తీ) భీమ్లా(23) అనే ఆదివాసి గొత్తికోయ మహిళలకు ఆరు నెల క్రితం వివాహమైంది. ఇరువురు భర్తల వద్దకు పోకుండా గొడవ పెట్టుకొని వచ్చి ఇంటి వద్దనే ఉంటున్నారు. ఈ నెల 5న భార్యను తీసుకుపోవడానికి భర్త రాగా వారు వెళ్లనని మోరయించారు. దీంతో తల్లిదండ్రులు మందలించడంతో ఈనెల 7న ఉదయం ఇంటి నుండి వెళ్లిపోయారు. తల్లిదండ్రులు గ్రామ పెద్దల సహకారంతో వెతికారు. ఇవాళ ఉదయం భూపతిపూర్ గ్రామ శివారులోని గుట్ట వద్ద ఇద్దరు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. తండ్రి నూనెం లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.





కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో బీఆర్ఎస్‌కు చెందిన దుండ్రా ఓదెలు, బాలే రాజయ్య సతీష్ రెడ్డి... వల్లెంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబువారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యూత్ అధ్యక్షులు సంపత్, ఇప్పలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు జంపయ్య, గ్రామ నాయకులు కొడారి ఓదెలు, కొన్నంపేట గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే పలిమెల మండలం బుర్గుగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌కు చెందిన 30 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాయిబాబు, చిన్నాన్న, యూత్ మండల అధ్యక్షులు దందర రాజేందర్, ఎంపీపీ బుచ్చక్కజిల్లా కార్యదర్శులు రామ్మోహన్రావు, వెంకటస్వామి పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో గుడ్ మార్నింగ్ ప్రైవేట్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఎం శశికుమార్ వివాహం ఇటీవల జరిగింది. మంగళవారం ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు శశి స్వగృహంలో కలసి వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ గుడాల అరుణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేడు తొర్రూరుకు కేటీఆర్ రాక

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర డ్వాక్రా మహిళలకు రూ. 750 కోట్ల
- వడ్డీ లేని రుణాలు పంపిణీ ప్రారంభం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ
- హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలం, పార్కింగ్ స్థలాలను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పాలకుర్తి నియోజకవర్గానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి కేటీఆర్ రానున్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం తొర్రూరు పట్టణ అభివృద్ధి మీద సంబంధిత అధికారుల తో సమీక్ష చేస్తారు. ఆ తర్వాత కనీవినీ ఎరగని రీతిలో 20 వేల మంది మహిళలతో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడతారు. అలాగే అదే రోజు మహిళా దినోత్సవ కానుకగా, రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాలకు రూ.750కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మహిళలకు చెక్కుల రూపంలో అందచేస్తారు. అలాగే అభయ హస్తం డబ్బులను కేటీఆర్ డ్వాక్రా మహిళలకు అందిస్తారు. ఈ సభ ఏర్పాట్లు, కేటీఆర్ కు స్వాగతం పలుకుతూ చేసే బైక్ ర్యాలీ, వివిధ ప్రారంభోత్సవాల పై పాలకుర్తి ఎమ్మెల్యే, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధుల తో తొర్రూరు లో పరిశీలించారు. అనంతరం పార్టీ నేతలు, ముఖ్య కార్యకర్తల తో ఏర్పాట్లపై చర్చించారు. అలాగే అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి, హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలం, పార్కింగ్ స్థలాలను మంత్రి ఎర్రబెల్లి పరిశీలించారు. ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. కేటీఆర్ సభ



విజయవంతానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మహిళ దినోత్సవం రాష్ట్రమంతా ఘనంగా జరుపుకోవాలన్నారు. తొర్రూరు లో జరిగే రాష్ట్ర స్థాయి ఉత్సవాలకు మంత్రి కేటీఆర్ వస్తున్నారని, ఈ ఉత్సవాలలో మొత్తం 750 కోట్ల రూపాయల నిధులను మహిళా దినోత్సవం కానుకగా మహిళల స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు అందిస్తున్నామన్నారు. 250 కోట్ల రూపాయలు పట్టణ ప్రాంతాల మహిళల కోసం కాగా, 500 కోట్లు గ్రామీణ మహిళల కోసమని మంత్రి తెలిపారు. మహిళలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న అభయ హస్తం నిధులు కూడా విడుదల చేస్తున్నామన్నారు. అలాగే రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి, 5 కోట్ల 10 లక్షలతో మొదటి విడతగా 3 వేల మందికి కుట్టు శిక్షణ ఇస్తున్నామని, విడతల వారీగా పాలకుర్తి నియోజకవర్గం లో 10 వేల మందికి కుట్టు శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. అనంతరం ఈ ప్రాజెక్టు ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి వివరించారు. కుట్టు శిక్షణ పొందిన పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన 500 మంది మహిళలకు కుట్టు మిషన్లు మంత్రి కేటీఆర్ అందిస్తారని మంత్రి చెప్పారు.

పట్టణంలో పలు ప్రారంభోత్సవాలు.......

ఇక తొర్రూరు పట్టణంలో యతి రాజారావు పార్క్, సమీకృత మార్కెట్స్ యార్డు, ఆడిటోరియం వంటి వాటికి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా జరుగుతాయని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్చంద్ర పవర్, ఆర్డీవో రమేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



కేటీఆర్ పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు : మంత్రి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఆదేశించారు. నేడు తొర్రుర్ లో కేటీఆర్ పర్యటన నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని యతి రాజారావు పార్క్ ప్రారంభోత్సవం, పక్కనే ఉన్న హెలిప్యాడ్, మున్సిపల్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవం, కుట్టుమిషన్‌ల పంపిణీ, కార్యక్రమాల పనులను పబ్లిక్ మీటింగ్ వద్ద కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవర్‌తో కలిసి సమీక్షించారు. పబ్లిక్ మీటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళకు సన్మానం కార్యక్రమాలలో పాల్గొంటారని, 20 వేలమంది తరలి రానున్నారన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రజాప్రతినిధులు కు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లు చేయాలన్నారు. పాత్రికేయుల కవరేజికి డీపీఆర్‌ఓకు బాధ్యత అప్పగించారు. అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ రమేష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పార్లమెంటు సమావేశాల్లో మహిళా బిల్లు ప్రవేశపెట్టాలి

ఈనెల 13నుండి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాలలో మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరుతూ భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మార్చి 10న ఢిల్లీ లోని జంతర్ మంతర్‌లో తలపెట్టిన దీక్ష ను జయప్రదం కావాలని భారత జాగృతి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి రోపొందించిన వాల్ పోస్టర్ ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం తొర్రూరులో ఆవిష్కరించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం 50శాతం మహిళలకు అమలు చేయకున్నా, తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కెసీఆర్ అని కొనియాడారు. అనంతరం మారిపెల్లి మాధవి మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశం లో మహిళా బిల్లు పెట్టాలని కవిత చేస్తున్న పోరాటానికి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని అన్నారు. బిల్లు పెట్టకపోతే తెలంగాణ లో మహిళలు బీజేపీకి తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు.

లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు పోటెత్తిన సందర్శకులు

- గోవింద నామస్మరణతో మార్మోగిన కొడవటంచ
- ఎమ్మెల్యే గండ్ర దంపతుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రేగొండ

గోవింద నామస్మరణతో కోటంచ ఆలయ ప్రాంగణం మారుమోగిపోయింది. లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల భాగంగా మంగళవారం ప్రధాన ఘట్టమైన మహా జాతర ప్రారంభమైంది. ఉదయం ఐదు గంటలకు స్వామి వారికి బోనాలతో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సాయంత్రం బోనాలు తిరగడంతో జాతర సాంప్రదాయ బద్దంగా ప్రారంభమైంది. లక్ష్మీనరసింహస్వామికి మొక్కులు చెల్లించేందుకు వేలాది మంది తరలివచ్చారు. భక్తుల కోలహాల మధ్య సాయంత్రం 6 గంటలకు స్వామివారిని పెద్ద రథంపై ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు ప్రభ బండ్లు ఏనుగ వాహనాలు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో భూపాలపల్లి డీఎస్పి రాములు ఆదేశాల మేరకు చిట్యాల సిఐ పులి వెంకట్, ఎస్సైలు శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, చల్ల రాజు పోలీస్ సిబ్బందితో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు. రేగొండ పీహెచ్‌సీ వైద్యాధికారిని హిమబిందు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏటా పాడిపంటలు పండి ఆర్థిక అభివద్ధి సాధించాలని ప్రజలు ఆకాంక్షించారు.



ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ రూరల్ జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దరతంపై ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాండ్రా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఆలయ అబివృద్ధికి కోటి రూపాయలతో ప్రాకార మండపం నిర్మిస్తున్నామని అన్నారు. రూ.65 లక్షలతో కళ్యాణ మండపం నిర్మాణానికి పనులు ప్రారంభించామని అన్నారు. త్వరలో మరిన్ని నిధులు కేటాయించి కోటాంచ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పబ్బ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు, ఈవో బిల్లా శ్రీనివాస్, ఎంపీపీ పున్నము లక్ష్మి రవి, జడ్పిటిసి సాయిని విజయ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గండ్ర సత్యనారాయణ రావు

శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు గండ్ర సత్యనారాయణ రావు జాతరను సందర్శించారు. లక్ష్మీనరసింహస్వామి కి ప్రత్యేక పూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు ఇప్పకాల నరసయ్య, మేకల బిక్షపతి తదితరులు ఉన్నారు.



మహిళా దినోత్సవాన్ని దిగ్విజయం చేయాలి

- జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

మహిళా దినోత్సవాన్ని దిగ్విజయం చేయాలని జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఎమ్మెల్యే డా రాజయ్య ఆదేశానుసారం ఎంపీపీ కందుల రేఖ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మహిళలకు పెద్దపీట వేస్తూ, ఆర్థిక స్వావలంబనకై పలు పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. వడ్డీ లేని రుణాలు అందిస్తున్న ఘనత ఏకైక ప్రభుత్వమని దేశంలోనే ఎక్కడా లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు మహరాణులని, మహిళల అభ్యున్నతి కోసం పలు పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఆడబిడ్డలకు పెద్దన్నగా, మనసున్న మహారాజుగా సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో సహకారం అందిస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందడుగు వేస్తున్నారని అన్నారు. మొత్తంగా 5వేల మంది మహిళలు పాల్గొనే, ఈకార్యక్రమం అధికారికంగా రేపు నియోజక వర్గ కేంద్రంలో జరిగే మహిళా దినోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డీఆర్డీఓ రాం రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ మోసాన్ని నిరసిస్తూ మాదిగల సంగ్రామ పాదయాత్ర : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మహాదేవపూర్

ఎసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మార్చి 6 న అంబట్ పల్లిలో ప్రారంభమైన సంగ్రామ యాత్ర రెండో రోజు మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రానికి చేరుకుంది. పాదయాత్ర రథసారథి ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి బట్టు విజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు 28 ఏండ్లుగా మద్దతు తెలిపిన బీజేపీ ప్రస్తుతం దేశంలో సంపూర్ణ మెజారిటీ తో అధికారంలో ఉండి కూడా పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించడం లేదని అన్నారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. దేశంలో ఇష్టమొచ్చినట్లుగా ఎన్నో బిల్లులను పార్లమెంట్ లో ఆమోదించుకుంటున్న బీజేపీ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఎందుకు పెట్టడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 1996 లో తిరుపతిలో 2014 లో భద్రాచలం లో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి ఇప్పుడు విస్మరించడమంటే నమ్మించి ద్రోహం చేయడమే అని అన్నారు. మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టిన తరువాత ఎస్సీ వర్గీకరణ గురించి కనీసం స్పందించడం లేదని అన్నారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌ను వేలాది మందితో దిగ్బంధం చేస్తామని అన్నారు. పెద్ద ఎత్తున అందరూ కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సురేష్, ఎంఎస్పీ జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్, గాజుల భిక్షపతి, మండల నాయకులు నల్లభూగ ధర్మయ్య లింగాల సమ్మయ్య, తూటీచర్ల దుర్గయ్య లింగాల సమ్మయ్య అయిల్లా సమ్మయ్య మంథని రవితేజ, లింగాల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు అన్నారు. మండలంలోని మల్లంపల్లి గ్రామంలో ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న అజ్మీరా సేవా నాయక్ అనే రైతు మృతిచెందిన విషయం తెలిసిందే.మంగళవారం మృతుని కుటుంబాన్ని ఎంపీపీ తన బృందంతో వెళ్లి పరామర్శించారు. అధైర్య పడవద్దు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన హోలీ సంబరాలు















నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ

ఏజెన్సీలో హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఐటీడీఏ పీఓ అంకిత్, ఏఎస్పీ సంకీర్త్ హెూలీ సంబరాల్లో ఉత్సహంగా పాల్గొన్నారు. మీడియా మిత్రులు, పలు రాజకీయ నాయకులు పీఓకు రంగులు పూసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండీ అఫ్జల్ ఆధ్వర్యంలో వేడుకలను పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఏఎస్పీ సంకీర్త్, ఏటూరునాగారం, వెంకటాపురం(కె) సీఐలు రాజు, శివప్రసాద్, ఎస్సైలు రమేష్, తాహెర్‌బాబా, తిరుపతిరావు హెూలీ వేడుకల్లో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. అలాగే స్థానిక మహిళలు ఏఎస్పీకి రంగులు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐటీడీఏ పీఓ అంకిత్, ఏఎస్పీ సంకీర్త్‌లు అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. హెూలీ వేడుకలను సంబురంగా జరుపుకోవాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు హోలీ వేడుకలు నిర్వహించారు. నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఇర్సవడ్ల వెంకన్న, సత్యం, దేవేందర్, నర్సయ్య, చిటమట రఘు, సులేమాన్, ప్రభాకర్, శ్రీనివాస్, ప్రభాకర్, శేఖర్, సత్యం, గోవర్ధన్, రాజేష్, ముత్తేష్, లకుమయ్య, లాలయ్య, వెంకటేశ్వర్లు, గంగాధర్, కందకట్ల శ్రీను, ఎస్. శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

మహాదేవపూర్ :మహాదేవపూర్ మండల కేంద్రంలో కుల మతాలకు అతీతంగా హోలీ సంబరాలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సర్పంచ్ శ్రీపతిబాపు హెూళీ సంబరాల్లో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. అందరూ కలిసిమెలిసి జీవించడానికి కావాల్సిన సౌభ్రాతత్వ వాతావరణాన్ని రంగుల పండుగ సృష్టిస్తుందని సర్పంచ్ అన్నారు. మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో హెూలీ పండుగ ఘనంగా నిర్వహించారు.

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు అన్ని గ్రామాల్లో మంగళవారం హెులీ వేడుకలు యువత, మహిళలు,పెద్దలు కులాలకతీతంగా ఒకరినొక్కరు రంగులు చల్లుకుంటూ హెులీ శుభాకాంక్షలు,ఆలయ్ బలయ్ తెలుపుకున్నారు. నిర్వహించారు.రెండు రోజులు ముకడుగా కామ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, యజేయు జర్నలిస్టుల సంఘము భూపాలపల్లి జిల్లా కొశాధికారి చింతల కుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మన్, సీనియర్ గ్రామీణ వైద్యుడు చొప్పరి రాజయ్య, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

చిట్యాల: హెూలీ పండగను పురస్కరించమని మండల వ్యాప్తంగా మంగళవారం హెూలీ సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో సిఐ పులి వెంకట్ గౌడ్ ఎస్సై కృష్ణ ప్రసాద్‌గౌడ్ హెూలీ వేడుకల్లో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. చల్లగిరిగ ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి హెూలీ వేడుకలు జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజెపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పిల్లలు ఆనందోత్సాహాల మధ్య హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐ పులి వెంకట మాట్లాడుతూ సంతోషకరమైన వాతావరణంలో హెూలీ సంబరాలు ప్రజలంతా కన్నుల పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ పూర్ణచంద్రరావు వివిధ పార్టీలకు చెందిన నాయకులు మధువంశీకృష్ణ, బుర్ర వెంకటేష్ గౌడ్ పెరుమాండ్ల రవీందర్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కట్కూర్ మొగిలి ప్రెస్ మిత్రులు ఆకుల హరీష్, గుర్రం చందు, చింతల మహేందర్ పాల్గొన్నారు.

గణపురం : మండలంలో మంగళవారం ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. వీధి వీధికి మహిళలు. పిల్లలు యువకులు పెద్ద ఎత్తున హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఎస్సై అభినవ్, సర్పంచ్ నార గాని దేవేందర్ గౌడ్. ఎంపిటిసి శివశంకర్ గౌడ్, ఉపసర్పంచ్ పొతర్ల అశోక్, ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు కూతురు రమణ, కార్యదర్శి నడిగొటి రాములు, కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం సింగరేణి ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు జరుపుకున్నారు

టేకుమట్ల : మండల కేంద్రంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాల్లోని యువతీ యువకులు మంగళవారం ఘనంగా హెూలీ సంబరాలను జరుపుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చల్ల రాజుతో పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు,యువకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, హెూలీ సంబరాన్ని జరుపుకున్నారు. సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్ గౌడ్, టేకుమట్ల సర్పంచ్ పొలాల సరోత్తం రెడ్డి, వర్తక సంఘ మండల అధ్యక్షుడు బొడ్డు సదానందం, టీజేఎస్ మండల అధ్యక్షుడు అంబాల రమేష్ ,యువజన సంఘాల నాయకులు, వర్తక సంఘం నాయకులు,పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : బచ్చన్నపేట మండల కేంద్రంలో హెూలీ వేడుకలు మిన్నంటాయి. రంగుల పండుగ హెూలీ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా సంబరాలు జరుపుకున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో యువతీ యువకులు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్
11
బుధవారం 08 మార్చి 2023






హోలీ సంబరాల్లో హన్మకొండ, వరంగల్ కలెక్టర్లు



నవతెలంగాణ-వరంగల్

హోలీపండుగను పురస్కరించు కొని హనుమకొండ జిల్లాకలెక్టర్ సిక్త పట్నాయక్ కుటుంబ సభ్యులతో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి దంపతులు హెూలీ పండుగ సందర్భం గా రంగుల చల్లుకుని ఒకరికి ఒకరు హెూలీశుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వాడవాడలా హోలీ సంబరాలు






నవతెలంగాణ-వరంగల్

చెడు పై విజయమే హెూలీ పండుగ అని మేయర్ గుండు సుధారాణి అన్నారు.మహా నగర ప్రజలందరికి గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి హెూలీ పండగ సందర్భం గా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బంధుమిత్రులతో ప్రజలు ఆనందంగా పండుగ జరుపుకోవాలని, వయస్సుతో సంబంధం లేకుండా చిన్నారుల నుంచి పెద్దల వరకుఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంతోషంగా జరుపుకునే హెూలీ పండగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించిన మేయర్, రసాయనాలు లేని రంగులు ఉపయో గించాలని అన్నారు.కామదహనం అనంతరం జరుపుకునే ఈ పండగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని మేయర్ ఆకాంక్షించారు.

సుబేదారి : కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు టీ ఎన్ జీ వోస్ యూనియన్ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు కలిసి వారికి జిల్లా ఉద్యోగుల పక్షాన హెూలీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఉద్యోగులందరికీ వారి కుటుంబ సభ్యులకు, జిల్లాప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు రాము నాయక్, జిల్లా నాయకులు సలీం, బింగి సురేష్, కుమారస్వామి, రాజీవ్, భగవాన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, రాజేష్ ఖన్నా, లక్ష్మీ ప్రసాద్, నరేష్, రామాంజనేయులు, హరినాథ్, రాంప్రసాద్, అనుప్, పైడిద్ద రాజు ,ఉదయ్ భాస్కర్, అజయ్, ప్రణయ్,రాజేష్ తదితరులు కలెక్టర్‌కి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

హెూలీ సంబరాల్లో భాగంగా హనుమకొండ కలెక్టర్ భవన్ లో కలెక్టర్‌ను మంగళవారం పండుగ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హెూలీ పండుగ సంబరాల్లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు, వరంగల్ జిల్లా టీజీ ఓ అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, కార్యదర్శిడాక్టర్ ప్రవీణ్ కుమార్, ఫణికుమార్, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్, మేన శ్రీను, వెంకటేశ్వర్‌రావు, అన్వర్ హుస్సేన్, మాధవరెడ్డి, సురేష్ కుమార్, నాగనారాయణ, రాజేష్ కుమార్, రవి, ఆస్నాల శ్రీనివాస్, సుధీర్‌కుమార్, బాలునాయక్, టీజీఓ సభ్యులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలో ఘనంగా హెూలీ సంబరాలు నిర్వహించారు ఈ హెూలీ సంబరాలలో పోలీస్ శాఖ కేసంద్రం స్టేషన్ ఎస్ఐ రమేష్ బాబు రెండో ఎస్ఐ తిరుపతి హెడ్‌కానిస్టేబుల్ మల్లయ్య, పోలీస్ సిబ్బంది, కేసముద్రంటౌన్ టిఆర్ఎస్ అధ్యక్షులు వీరు నాయక్, సీనియర్ జర్నలిస్ట్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు వినోద్ రాజ్, రఫీ ,శ్రీనివాస్, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి జీవితాల్లో రంగులమయంతో రసవత్తరంగా ఉండి ఆనందంగా జీవించాలని వారు ప్రజలందరినీ కోరారు.

హనుమకొండ చౌరస్తా : ఈ రోజు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హన్మకొండలోని బీసీ సంక్షేమ సంఘం కార్యలయంలో జరిగిన హెూలీ వేడుకలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఈ హెూలీ రాష్ట్ర ప్రజలందరి లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వద్ద కొండ వేణుగోపాల్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు చిర్ర రాజు, తాళ్ళపేల్లి సురేష్, చిర్ర ఉపేందర్, కసాగాని అశోక్, మర్యసునీల్, పంజల మదు, రమేష్ గౌడ్, నాగపురి, సురేష్ తదతరులు పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం వసంతానికి స్వాగతం పలుకుతూ వచ్చిన ఈ రంగుల రంగేళి హెూలీ అందరి జీవితాల్లో రంగులు అద్దాలని హెూలీ పర్వదినాన్ని ప్రజలు చిన్న, పెద్ద తేడా లేకుండా ఘనంగా జరుపుకున్నారు. సోమవారం రాత్రి కామ దహనం అనంతరం మంగళవారం ఉదయం చిన్నారులు, పెద్దలు, యువకులు, మహిళలు రంగులు చల్లుకొని హెూలీ పర్వదిన సంబరాలు నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని పాటలుపాడుతూ నత్యాలు చేశారు. హెూలీ సంబరాలు మండలంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు గామాల్లోనీ యువకులు మహిళలు చిన్నారులు సంబరాలు జరుపుకున్నారు.

రంగుల రంగోలి హెూలీ పండగ సందర్భంగా నడికూడ బిఆర్ఎస్ మండల నాయకులు పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రంగులు పూసి పుష్పగుచ్చం అందజేసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా మాట్లాడుతూ కొత్త వసంతానికి స్వాగతం పలుకుతూ వచ్చిన రంగుల రంగోలి హెూలీ పండగ నియోజకవర్గంలోని ప్రజల అందరి జీవితాల్లో రంగులు అద్దాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలందరికీహెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, రైతు మండల కోఆర్డినేటర్ సుదాటి వెంకటేశ్వర్లు, దళిత బంధు మండల కోఆర్డినేటర్ కరుణాకర్, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,యూత్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రం లో మంగళవారం హెూలీ పండుగ సందర్భంగా పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి స్థానికులతో కలిసి ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరి కొకరు రంగులు చల్లుకుంటూ ఆనంద సాగరంలో పరవశంపొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలతిమాట్లాడారు.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపంగా ఇలాంటి పండుగలను ఆనవాయితీగా ప్రతి ఏటా జరుపుకోవడం ఒక విశేషంగా భావించవచ్చు. ఈ హెూలీ వేడుకల్లో మహిళా మండలి అధ్యక్షురాలు బరిగల విజయ, మనెమ్మ ,భూలక్ష్మి,హేమ, సునీత,సోమక్క ఉపేంద్ర, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెూలీ వేడుకల్లో బాగంగా సర్పంచ్ మాలతి-సోమేశ్వరరావు,ఎంపిటిసి మాడుగుల రాజు తదితరులు పాల్గొని వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్లో సైతం వేడుకలు ఘనంగా జరిగాయి.అలాగే మండలం లోని భట్టు తండా 2లో ఉపసర్పంచ్ అసావత్ సరోజన-జలపతి ఆధ్వర్యం వేడుకలు ఘనంగా జరిగాయి.మండలం లోని 33 గ్రామాల్లో హెూలీ ప్రధాన రహదారులు,పుర వీధుల్లో వయసుతో నిమిత్తం లేకుండా పాల్గొని తిరుగుతా ఆటలతో, పాటలు పాడుకుంటూ రంగులతో ఒకరినొకరు పూసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. మండలంలో మొత్తం మీద హెూలీ వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయని చెప్పవచ్చును.

ఎన్జీవోస్ కాలనీ : సమాజంలోని ప్రతీ ఒక్కరు శ్రమను, సంస్కృతిని గౌరవించాలని సైకిల్స్ వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జంగ గోపాలరెడ్డి అన్నారు. మంగళవారం రాంనగర్ లోని ఎస్ఎస్ అపార్ట్మెంట్స్ వద్ద సైకిల్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులను గోపాల రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జంగ గోపాల రెడ్డి మాట్లాడుతూ శ్రమ ను సంస్కృతిని గౌరవించడం, తగిన ఫలితాన్ని కోరడం, శ్రామిక మహిళా హక్కులని చాటడం 150 ఏండ్ల క్రితమే జరిగిందన్నారు. ఆ స్ఫూర్తిని, శ్రమ గౌరవ సాంస్కతిని సైకిల్‌వాకర్స్ అసోసియేషన్ గౌరవిస్తుందని, అందులో భాగమే ఈ శ్రామిక మహిళలకు సన్మానం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతకుమార్, మామిడినర్సయ్య, సత్యనారాయణ, రా జు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య సోషల్ మీడి యా నాయకులు గొడుగు వెంకట్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, వృ త్తి సంఘాల నాయకులు కంచర్ల కుమారస్వామి, గిరిజన సం ఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీకాంత్, దూడపాక రాజేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల : మంగళవారం పట్టణ పూర్వ ప్రముఖులు, స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు ఘనంగా హెూలీ రంగేళి ..సంబరాలు జరుపుకున్నారు. ఉదయం ఎనిమిది గంటలకే స్థానిక బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శీను ఆధ్వర్యంలో హెూలీ సంబరాలను అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ కూడలి వరకు డప్పు వాయిద్యాలతో రంగులు పూసుకుంటూ సంతోషంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాస క్యాంపు కార్యాల్లోకి వెళ్లి హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ తిలకం దిద్దారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకష్ణ, వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సారంగపాణి, సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషన్‌తో పాటు స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,ఉండగా జర్నలిస్టులు ,కార్మిక సంఘాలు ,వ్యాపార సంఘాలు ,యువత హెూలీ సంబరాలు జరుపుకున్నారు.

శాయంపేట : మండల పరిధిలోని గ్రామాలలో యువకులు మంగళవారం హెూలీ పర్వదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. శాయంపేట వర్కింగ్ జర్నలిస్టులు పోలీసులతో కలిసి ఫ్రెండ్లీ హెూలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు మాట్లాడుతూ పకతి అందిస్తున్న సహజ సిద్ధమైన కలర్స్ తోనే హెూలీ వేడుకలను జరుపుకోవాలని, ఇతర రంగులను వినియోగించడం వల్ల స్కిన్ ఎలర్జీ వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. హెూలీ వేడుకలు ముగిసాక ఈతరానివారు చెరువులు, ఎస్సారెస్పీ కాలువల ప్రాంతంలోకి వెళ్లవద్దని హెచ్చరించారు. హెూలీ పర్వదిన వేరుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. యువకులతో పోటీపడి యువతులు సైతం హెూలీ పర్వదిన వేడుకల్లో పాల్గొని కోడిగుడ్లు కొట్టుకుంటూ హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో జర్నలిస్టు మిత్రులు తిలక్ బాబు, సూర్య ప్రకాష్ వెంకటేశ్వర్లు, వేణు, నవీన్, రమేష్, సంతోష్, శ్రీధర్, రాజేందర్, బాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలో మండలంలోని ఇతర గ్రామాల్లో మంగళవారం ఎంతో ఉత్సాహంగా హెూలీ సంబరాలను జరుపుకున్న యువకులు. వివిధ రకాల రంగులను ఉపయోగించి స్నేహపూర్వకంగా హెూలీ పండుగను ఎంతో ఘనంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో యువకులు ఉ త్సాహవంతులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ మానికి సర్పంచ్ నానబోయిన రాజారం, ఉపసర్పంచ్ దాసరి లతా నాగేశ్వరరావు, వార్డు సభ్యులు తదితరులు డీజే పాటలకు చిందులు వేస్తూ రంగులను చల్లుకుంటూ ఒకరికి ఒకరి కి హెూలీ శుభాకాంక్షలు తెలుపుపుకున్నారు.

గార్ల : మండలంలో మంగళవారం హెూలీ పండుగ వేడుకలను యువకులు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు.తారతమ్య భేదాలు లేకుండా సామరస్య భావంతో ప్రజలు మార్కెట్ లో లభిస్తున్న వివిధరకాల రంగులు, ప్రకతిలో లభించిన మోదుగుపూలు తదితర రంగులను ఒకరిపై ఒకరు చలుకుంటూ,నత్యాలు చేస్తూ హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.స్థానిక పోలీసు స్టేషను లో ఎస్సై బానోత్‌వెంకన్న అధ్వర్యంలో పోలీసులు కుటుంబ సభ్యులతో హెూలీ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, యువత ఉన్నారు.

గూడూరు : మండలంతో ఘనంగా హెూలీ వేడుకలను నిర్వహించారు హెూలీ సందర్భంగా గుడూరు మండల కేంద్రంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ సంబరాలు నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో సిఐ యాసిన్ ఎస్ఐ సతీష్ పోలీసు సిబ్బంది హెూలీ సంబరాలు పాల్గొన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు నిర్వహించారు. వేరు వేరుగా జరిగిన హెూలీ వేడుకల్లో జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు నునవత్ రమేష్, మండల అధ్యక్షులు కత్తి స్వామి, బిఆర్ఎస్‌నాయకులు చీదురు వెంకన్న, పెసర శివ, బోడ ఎల్లయ్య శ్రీహరి, నాయకులు, యువత హెూలీ సందర్భంగా పాల్గొన్నారు.

బయ్యారం : హెూలీ పండుగ వేడుకలను మండలంలో ప్రజలు, యువత ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని బాల్యతండా గ్రామంలో జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు ఆధ్వర్యంలో జరిగిన కామ దహనం, హెూలీ సంబరాల్లో బాల్యతండా, చీన్యతండా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ బిందు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, అందరూ హెూలీ పండుగను ఆనందంగా జరుపుకోవాలని సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించాలని రసాయనాలను వినియోగించ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జరుపుల కవిత -శ్రీనివాస్, నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, బానోత్ మంత్రియా, గ్రామస్తులు పాల్గొన్నారు.











పేద జనాలకు అండగా ముప్పారం పరిరక్షణ సమితి



నవతెలంగాణ-ధర్మసాగర్

నిరుపేద జనాలకు అండగా ముప్పారం పరిరక్షణ సమితి పనిచేస్తుందని రామక్క చారిటబుల్ ట్రస్ట్ కమిటీ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని. గుంటుపల్లి రేణుకవెంకట్ అన్నారు. మండలంలోని ముప్పారం గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలను మంగళవారం పరామర్శించడంతో పాటు ఆయా కుటుంబాలకు ఆర్థికసాయం అందజేసారు. ఇందులో భాగంగా ముప్పారం గ్రామ పరిరక్షణ సమితి - ట్రస్ట్ కన్వీనర్ గుంటుపల్లి రేణుక వెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం బాధిత కుటుంబాలను పరిరక్షణ సమితి సభ్యులు పరమర్శించారు. గ్రామంలోఅనారోగ్యంతో మరణించిన బొనగాని సుక్కమ్మ (56) ఇంటికి వెళ్ళి ఆమె భౌతికగాయాన్ని సందర్శించి, అంతిమ యాత్రలో పాల్గొనడం జరిగింది. ఈ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కోసం రు.5వేలు అందచేయడం జరిగింది. మరణించిన కుటుంబానికి మరో ధైర్యం ఇస్తూ భవిష్యత్‌లో ఆ కుటుంబానికి అండగాఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఇటీవలే అనారోగ్యతో చనిపోయిన బోనగాని కుమారస్వామి (55) కుటుంబ వద్దకు వెళ్లి పరామర్శించి మనోదైర్యం ఇచ్చి ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమాల్లో తాళ్లపల్లి వెంకన్న, బొనగాని సమ్మయ్య, కోతి సాంబరాజు, వెంకటరాజ్యం, ముంజ మహేందర్ గౌడ్, ముక్కెర రవి, ముంజ రాజు, గుంటిపల్లిరాజు, పన్నీరు రాజబాబు తోపాటు పలువురు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు,గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

పేదల కోసం కొట్లాడే ఏకైక పార్టీ ఎర్రజెండా



నవతెలంగాణ-చెన్నారావుపేట

పేదల కోసం కొట్లాడి ఏకైక పార్ పేదోని వంచిస్తూ పెద్దోనికి వంత పాడుతున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. మండల కేంద్రంలో లింగగిరి గ్రామంలో మంగళవారం దళితులు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ 9 సంవత్సరాలుగా పేదలను మభ్యపెడుతూపబ్బం గడుపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ఇ ల్లు జాగలు లేని నిరుపేదలకు ఇంటి జాగాతో పాటు నిర్మాణానికి 5 లక్షల రూపాయలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇండ్ల జాగలు వచ్చేంతవరకు ఎర్రజెండా తోడుగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. ముఖ్యఅతిథిగా వచ్చిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు మాట్లాడుతూ పేదల కోసం కొట్లాడే ఏకైక పార్టీ ఎర్రజెండా పార్టీ అని రాష్ట్రంలో ఇల్లు జాగలేని ప్రతి ఒక్క నిరుపేదకు ఇల్లు జాగ వచ్చేంతవరకు ప్రజా పోరాటం ఆగదని

ఓటుకు నోటు కాకుండా ప్రజల కోసం పోరాడే పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.ధరలు పెంచుతూ పేదోని వంచిస్తూ కార్పోరేటర్లకు చాయ్ అ మ్మినట్టు దేశాన్ని అమ్ముతున్న మోదిని తీవ్రంగా వ్యతిరేకించారు. వానకు తడిసి ఎండకు ఎండైనా సరే ఈ భూమిని సాధించేంతవరకు ఇక్కడి నుంచి అడుగు బయట పెట్ట కండి అని ధైర్యం చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఆశలు చూపుతూ కాలం వెళ్లదీస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.. ఇకనైనా పేదల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సభ్యులు నమిండ్లస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శారద పాల్గొన్నారు

కోమటిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడును చంపుదామని బెదిరిస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఉద్యమ నాయకుడు దామెర కొండ కొమరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుధాకర్ తండ్రి ఉషా గౌడ్ కమ్యూనిస్టు పార్టీ యోధుడని కొనియాడారు.ఆయన ఆశయాలను పునికిపుచ్చుకున్న చెరుకు సుధాకర్‌గౌడ్ డాక్టర్‌గా సేవలందిస్తూ, పేక ప్రజల తరపున పోరాటం చేస్తున్న నాయకుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజా సంఘాలు, పౌర హక్కుల తరపున పోరాటం చేసినవ్యక్తిఅని, తెలంగాణ ఉద్యమంలో మొట్టమొదటి పీడీ యాక్ట్ కేసు నమోదు నమోదు చేసి వరంగల్ జైలులో నెల రోజులు శిక్ష అనుభవించిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక సీఎం కేసీఆర్ వెలమ, రెడ్డి కులస్తులకు అత్యధిక ప్రాధాన్యతలిస్తున్నారు. ప్రజలను ఆదరణ పొందుతున్న డాక్టర్ చెరుకు సుధాకర్‌ను కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చంపుతామని బహిరంగంగా ప్రకటించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టన్నారు. సుధాకర్ గౌడ్ కు ప్రాణహాని జరిగితే వెంకట్ రెడ్డి బాధ్య త వహించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో శ్రీను, సతీష్, యుగంధర్, అశోక్, రాజు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుడిని ప్రభుత్వమే ఆదుకోవాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బండపెల్లి సత్యం తాడిచెట్టు ఎక్కి దిగుతున్న గ్రామంలో తాడిచెట్టు పై కిందపడి గాయాలపలైన గీతా కార్మికుని ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాళ్ళ తిలక్ బాబు బిజెపి పార్టీ గీతాసెల్ మండల అధ్యక్షుడు గుండ్లపల్లి రాములు కల్లుగీత కార్మిక పనివాళ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చిర్రా వెంకన్న గౌడ్ మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత వత్తిని నమ్ముకున్న గౌడ కులస్తుడు మతిలో భాగంగా రోజు తాడిచెట్టు ఎక్కుతూ దిగుతున్న క్రమంలో ప్రమాదాసిత్తు జారి కిందపడి గాయాలపాలై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇట్టి కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని రంగాలుగా ఆదుకోవాలని అన్నారు గీత వత్తిని నమ్ముకొని జీవిస్తున్న ఇంటి యజమాని తాడిచెట్టు పై క్రిందపడి దావాఖానలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంతేకాకుండా ఆ కుటుంబం రోడ్డు పాలు అయిందని ఊటకడవని స్థితిలో గీత కార్మికులు ఉన్నారని వారిని తక్షణమే సహాయంగా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు పెండింగ్లో ఉన్న క్లైమ్స్ లను కూడా తక్షణమే పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమం లో గిరగాని యాకన్న గౌడ్ వెలుగుచు నాగయ్య శాస్త్రి సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు మాజీ మండల సిఐటి కార్యదర్శి ప్రమాణ బాబు గౌడ్ సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా హోలీ సంబరాలు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పిల్లలు పెద్దలు ప్రజాప్రతినిధులు అధికారులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆయా గ్రామాల రోడ్లపైకి వచ్చి హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పోలీస్ ఎస్ఐ జితేందర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో పోలీసు బందం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు అనంతరం పోలీస్ విలేకరులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ సెంటర్ వద్ద రంగురంగుల కళ్ళల్లో పూసుకొని హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు అనంతరం వివిధ రాజకీయ పార్టీల నేతలు మరియు ఆర్య వైశ్య సంఘం నేతలు కల్లార్లు పూసుకొని సంబరాలు నిర్వహించుకున్నారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

12
మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ
బుధవారం 08 మార్చి 2023

విఆర్‌ఏ కుటుంబానికి వీసీవో చేయూత



నవతెలంగాణ-నెక్కొండ

అనారోగ్యంతో మృతిచెందిన వీఆర్‌ఏ కుటుంబానికి వీసీవో ఆర్థిక చేయూతనందించారు. మండలంలోని నాగారం గ్రామ వీఆర్‌ఏ తెప్ప బాబు అనారోగ్యంతో కొంతకాలం క్రితం మృతిచెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన బాబుకు ఇద్దరు కుమార్తెలు, భార్యఉన్నారు. దీంతో మానవతా దృక్పథంతో స్పందించిన సాక్షరభారత్ గ్రామ కో-ఆర్డినేటర్ కూరపాటి శ్రీనివాస్ రూ.10వేలు బాబు ఇద్దరు కుమార్తెల పేర్లపై పోస్టాఫీసులో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఒక్కొక్కరిపై రూ.5వేల చొప్పున డిపాజిట్ చేసి పాస్‌పుస్తకాలను తల్లి నవీన సమక్షంలో పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంలో శ్రీనివాస్‌ను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామానికి నేడు మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో అక్కడ హెలిప్యాడ్, సభాస్థలి, పార్కింగ్ స్థలాలనులను, ఇతర ఏర్పాట్లను మంగళవారం బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సందర్శించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని కేటీఆర్ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభిస్తారని కావున ఈ స్క్రీనింగ్‌ని మహిళలు ఉపయోగించు కోవాలని ఎమ్మెల్యే కోరారు.

మంగళ వారిపేటలో రోడ్డు ప్రమాదం



నవతెలంగాణ-ఖానాపురం

ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొట్టిన సంఘటన మండల కేంద్రంలోని మంగళూరు పేట గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మంగళారిపేట శివారు సబ్ స్టేషన్ దగ్గరలో ఉదయం11:40 గంటల సమయాన ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొట్టాయని, వాహనంలో ప్రయాణిస్తున్న నిర్మల్ జిల్లాకి కి చెందిన నేరెళ్ల శ్రీనివాస్, అతని భార్య, ఇద్దరు పిల్లలు రేశ్వంత్ సాయి, అఖిల్, ఇంకో కారులో ప్రయాణిస్తున్న హన్మకొండ కి చెందిన పద్మ, పద్మావతి, సహజ్ ల కి తీవ్ర గాయాలయ్యాయని గమనించి అంబులెన్సుకి సమాచారం అందించగా నిర్ణీత సమయంలో అంబులెన్స్ రాకపోవడంతో ఖానాపూర్ పోలీస్ పెట్రో కార్ లో నర్సంపేట ఏరియా హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు.

మైనర్ బాలికపై అత్యాచార యత్నం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని ఓ గ్రామానికి చెందిన 70 సంవత్సరాల పైబడిన వద్ధుడు మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి రాగా సదరు మైనర్ బాలిక ఇంటి ఎదురుగా ఉండే వ్యక్తి ఈ దారుణానికి వడిగట్టడం చర్చనీయాంశంగా మారింది. బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మైనర్ బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అత్యాచారం చేసిన వ్యక్తిని పోలీస్ స్టేషన్ లో పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. ఎందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అంతర్జాతీయ సామాజిక సేవ సమావేశానికి ఎంపిక

నవతెలంగాణ-మట్టెవాడ

బికనర్ జిల్లా రాజస్థాన్ లో మార్చి నెలలో రెండు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సామాజిక సేవా సమావేశం నకు వరంగల్ నుండి తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు మల్లారెడ్డి సలహాదారు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శి శంకర్రావు యాదవులకు ప్రత్యేక ఆహ్వానం అందింది. అంతర్జాతీయ సామాజిక సేవ సమావేశ నిర్వాహకులు వరల్డ్ రికార్డర్,రిటైర్డ్ ఆర్మీ మేవాసింగ్ నిర్వహణలో ఈ సమావేశం జరగనుంది.దేశంలో ఆయారాష్ట్రాలలో విభిన్నమైన సేవా రంగాలలో పనిచేస్తున్న సామాజిక సేవా కార్యకర్తలను ఆహ్వానించి వారికి మార్చి 11 ,12 రెండు రోజులు జరిగే వర్క్ షాప్ కి ప్రత్యేకంగా ఆహ్వానించారు. అంతర్జాతీయ సామాజిక సేవా సమావేశానికి ఆహ్వానం అందిన సందర్భంగా అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం వెళ్లడం ఆనందదాయకమని, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుటకు మరింతగా ఈసమావేశం తోడ్పడుతుందని అన్నారు.

మహిళల కోసం మహిళ ఆరోగ్య కేంద్రాలు



నవతెలంగాణ-మట్టెవాడ

ఈనెల 8న తెలంగాణ ప్రభుత్వం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రవేశపెడుతున్న మహిళా ఆరోగ్య "కార్యక్రమమును వరంగల్ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పర్వతగిరి, చెన్నారావుపేట, పట్టణ ప్రాథమికఆరోగ్య కేంద్రాలు కీర్తినగర్, రంగసాయిపేట లలో స్థానిక ప్రజాప్రతినిధులచే ప్రారంభోత్సవం చేయబడుతుందని వరంగల్ జిల్లా వైద్య అధికారి కాజీపేట వెంకటరమణ మంగళవారం పత్రికలకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గోపీఆదేశాలతో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాల్‌రావు, డాక్టర్ ప్రకాష్ సంబంధిత సిబ్బందితో మహిళ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాట్లు చేయడం జరుగుచున్నదనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు వచ్చే ఆరోగ్య సమస్యల పైన అవగాహన కల్పిస్తూ మహిళా వైద్యరాలుచే, మహిళా సిబ్బందిచే స్త్రీలకు సాధారణంగా వచ్చే వ్యాధులు గర్భాశయక్యాన్సర్, రక్తహీనత, మూత్రకోశ సంబంధిత వ్యాధులు, లైంగిక సంబంధమైన అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్స్,రుతువిరతి , అసహజమైన రుతుచక్ర సమస్యలు,శారీరక బరువు మేనేజ్మెంట్ పరీక్షలు చేసి వారికి అందుబాటులో ఉన్న వైద్యం చేసి లేకుంటే ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నర్సంపేటకు, ఎంజీఎం వరంగల్ రెఫర్ చేసి అక్కడ పూర్తి వైద్యం అందించడానికి ప్రణాళిక తయారు చేయడం జరిగిందని తెలియజేశారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలను ప్రతి 18 సంవత్సరాలు నిండిన స్త్రీలను పైన పేర్కొన్న నాలుగు ఆరోగ్య కేంద్రములకు రెఫర్ చేయడం జరుగుతుందని ప్రతి మంగళవారము ఓపి నిర్వహించడం జరుగుతున్నందున ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి ఆరోగ్య సమస్యలకు తగిన సేవలు పొందాలని తెలిపినారు.

విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్ విద్య గీటురాయి

టీఎస్ఆర్‌జేసీ ప్రిన్సిపాల్ బాల్‌రాజుగౌడ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్ విద్య గీటురాయి అని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల జూనియర్ కళాశాల హసన్‌పర్తి ప్రిన్సిపాల్ బాలరాజుగౌడ్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు టీఎస్ఆర్‌జేసీ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు ఆకుతోట సాంబయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ బాలరాజుగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితేనే తాము అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు సరళారెడ్డి, ఇందుమతి, ప్రసున్న, ప్రమీల, లిల్లీగ్రేసి, ప్రియదర్శిని, రామారావు, సదానందం, వినోద, సునిత, స్వప్న, సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రమణ, రికార్డు అసిస్టెంట్ ప్రకాష్, లైబ్రరియన్ వెలిశోజు సురేష్, ఏఎన్ఎం మమత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేడుకలు ఘనం-మహిళా రక్షణ శూన్యం



నవతెలంగాణ-మట్టెవాడ

మహిళలకు ఎంతో గౌరవ మర్యాదలు కల్పిస్తున్నట్లుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారే కానీ మహిళల రక్షణ పట్ల పలకుల్లు తీసుకునే చర్యలు శూన్యమని సామాజిక ప్రముఖ సామాజికవేత్త దేవి అన్నారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర స్థాయి సంస్కృతిక ఉత్సవాలు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జన్ను లావణ్య అధ్యక్షతన శంభునిపెట్ లోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ శ్రామిక మహిళల పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచే నిత్యవసర ధరల వల్ల మహిళల పైన అధిక భారం పడుతుందని అన్నారు. గ్యాస్ ధర విపరీతంగా పెరిగిపోవడం వల్ల గహిణులపై వారం అధికంగా అయ్యిందని మహిళలు 24గంటలు ఇంటిలో పనిచేస్తున్న తగిన గుర్తింపు రాక అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కుటుంబ పరంగా చూస్తే మహిళగా పుట్టినప్పటి నుండిదుఃఖమే మిగిలిందని మహిళగా పుట్టి చదువుకోవాలన్న, పెళ్లి చేసుకోవాలన్నా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. శ్రామిక మహిళలు 18వ శతాబ్దంలో పని గంటల తగ్గింపు కోసం పోరాడి చనిపోవడం వల్ల అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని ఇన్ని దశాబ్దాలు గడిచిన మహిళలు వివక్షకు గురి అవు తున్నాయి అన్నారు ప్రభుత్వాలు మహిళల కోసం రూపొందించిన చట్టాలు ఆచరణలో సక్రమంగా అమలు కావడం లేదని మహిళలకు ఇచ్చే రిజర్వేషన్ బిల్లులు అమలు కాకపోవడనికి చర్యలు తీసుకోక పోవడమనే ఆరోపించారు శాస్త్ర సాంకేతిక రంగాలు చాలా అభివద్ధి చెందాయని గొప్పలు చెప్పుకుంటున్న ఈ సందర్భంగా కూడా మహిళల మీద అత్యాచారాలు, ఆసిడ్ దాడులు, వరకట్న వేధింపులు, ప్రేమన్మాద దాడులు అధికం అయ్యాయని గర్భంలో శిశువుఆడ పిల్ల అని తెలువగనే గర్భాన్ని తొలగించే అత్యంత నీచ స్థాయికి దిగజారి పోయారని ఆవేదన చెందారు.అన్నిటికి ముందుగా మహి ళలను చూసే దృష్టి కోణం పట్ల పురుషులు మారాలన్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా మహిళలు అందరూ కలిసి పోరాడాలనీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు వేముల ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, మాజీ జిల్లా కార్యదర్శి మాలోతు సాగర్, ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, వరంగల్ జిల్లా కార్యదర్శి వళదాసు దుర్గయ్య, అధ్యక్షులు దసరాపు అనీల్, జిల్లా నాయకులు రమేష్ ,రాజేష్ కన్నా, ప్రవీణ్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఎర్రగట్టు వెంకన్న జాతర

గ్రామాల నుంచి గుట్టకు చేరిన ఉత్సవ విగ్రహ ప్రతిమలు - కనుల పండుగగా శ్రీవారి కళ్యాణం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అంబాల క్రాసు రోడ్డులో ఎర్రగట్టు వెంకన్న జాతర మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. హసన్‌పర్తి-భీమారం ఉమ్మడి గ్రామాల నుంచి అలివేలు మంగమ్మ పద్మావతి సమేత శ్రీనివాస ఉత్సవ విగ్రహ ప్రతిమలు రాత్రి ఎర్రగట్టుగుట్టకు చేరుకున్నాయి. హసన్‌పర్తి నుంచి పెద్ద రథ చక్రాల బండి మీద, భీమారం నుంచి చిన్న రథ చక్రాల బండి మీద ఊరేగింపుగా అలివేల మంగమ్మ పద్మావతి సమేత శ్రీనివాస ఉత్సవ విగ్రహ ప్రతిమలకు ఆయల కార్యనిర్వహణ అధికారి పి.కిషన్‌రావు, ఆలయ చైర్మెన్ చింతల లక్ష్మణ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారులు ఆరుట్ల శ్రీదరాచార్యులు, వేదాంతం పార్థసారదాచార్యులు వేదమంత్రోచ్ఛరణలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎర్రగట్టు దేవస్థానం ఆలయ ప్రాంగణంలో రాత్రి 11.48 గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణల నడుమ సాగిన కళ్యాణ మహోత్సవ వేడుకలను చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి కుటుంబ సభ్యులు, ఆలయ చైర్మెన్‌చింతల లక్ష్మణ్‌యాదవ్, కార్యనిర్వాహణ అధికారి పి.కిషన్‌రావు, ఆలయ ధర్మకర్తలు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు గురుమూర్తి శివకుమార్, జక్కుల రజితవెంకటేశ్వర్లుయాదవ్, ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్ వీసం సురెందర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఆరెపల్లి సృజనశ్రావణ్, బూర శ్రీనివాస్, కంచర్ల త్యాగరాజు, దేశిని భరత్, కాల్వ శ్రీనివాస్, మడ్డి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం కుల పెద్దలు పిట్టల కుమారస్వామి, పెద్దమ్మ నర్సింహరాములు, పిట్టల సదానందం, పెద్దమ్మ శ్రీనివాస్, నాయకులు మారపల్లి రాంచంద్రారెడ్డి, ఆరెల్లి వెంకటస్వామి, కేదాసి రాకేష్, వేల్పుల సదానందంయాదవ్, తదితరులు పాల్గొన్నారు.





గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

ఎర్రగట్టు వెంకన్న జాతర మొదటి రోజు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు ఆయా గ్రామాల నుంచి ఎడ్లు, మేకలు, గొర్రెల బండ్లతో పాటు ఏనుగు ప్రతిమల రథచక్రాల బండ్లు ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంబం చుట్టూ ప్రదిక్షణలు చేశాయి. ఈ సందర్భంగా భక్తులు ఉత్సాహంతో చేసిన గోవింద నామస్మరణ ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది.

మండల ప్రజల అభివద్దే లక్ష్యం : జెడ్పీటీసీ చాడ సరిత



నూతనంగా ఏర్పడిన వేలేరు మండలానికి మొదటి జెడ్పీటీసీగా చాడ సరిత ఎన్నికయ్యారు. మండలములోని వివిధ గ్రామాల అభివద్ధిలో భాగస్వామ్యమవుతున్నారు . నిత్యం ప్రజలతో మమేకమవుతూ జెడ్పిచైర్మన్ ఎం సుదీర్ కుమార్ సహకారంతో మండలానికి అత్యధిక జెడ్పి నిధులు తెస్తూ మండల గ్రామాల, ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న క్రమంలో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ .

నవ తెలంగాణ వేలేరు : మీ రాజకీయ ప్రస్థానం గురించి ?

జెడ్పీటీసీ : నూతనంగా ఏర్పడిన వేలేరు మండలానికి జెడ్పిటీసీ స్థానం జనరల్-మహిళకు కేటాయించారు . అన్నయ్య ఎమ్మెల్సీ, రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రొత్సాహంతో ఎమ్మెల్యే డాక్టర్ టి . రాజయ్య సహకారంతోటిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచాను.2019 జూలై 5న జెడ్పిటీసీగా ప్రమాణ స్వీకారం చేసాను. నాకు రాజకీయం కొత్త, కొత్త మండలానికి జెడ్పిటీసీగా ఎన్నికయ్యాను .

నవ తెలంగాణ : మీ విద్యాభ్యాసం గురించి ?

జెడ్పీటీసీ: మాది వేలేరు మండలం షోడషపల్లి గ్రామం, జెడ్పిహెచెస్ మల్లికుదుర్లలో 10వ తరగతి చదివాను . డిప్లొమా ఇన్‌హోం సైన్సు ఫైనల్ ఇయ ర్ చదువుతున్న క్రమంలో వివాహమైంది. మూడేళ్ల విరామం తరువాత పిం గిలి మహిళా కళాశాలలో బిఏ పూర్తి చేసాను. ఎస్డీఎల్సీలో ఎంఏ పొలిటికల్ సైన్స్ లో చేరి మొదటి సంవత్సరం పూర్తి చేసాను. ఫైనల్ ఇయర్లో హాల్ టికెట్ మిస్ కావడం చేత ఎంఏ పూర్తి చేయలేదు.

నవ తెలంగాణ : జెడ్పీలో మొత్తం ఎంతమంది మహిళా జెడ్పిటీసిలు ఉన్నారు ?

జెడ్పిటీసీ : జెడ్పీలో 7 స్థానాల్లో ఐదుగురం మహిళలమే. రెండు కో-ఆప్టెడ్ స్థానాల్లో ఒకరు మహిళ, మొత్తం తొమ్మిది స్థానాలకు ఆరుగురం మహిళమే.

నవ తెలంగాణ : ఒక మహిళగా రాజకీయ రంగం ఎలా ఉంది ?

జెడ్పిటీసీ : ఏ రంగంలోనైనా మహిళలకు ఆటు పోట్లు తప్పవు .వాటిని అధిగమించి ముందుకు సాగాలి . రాజకీయంలో , అభివద్ధి పనులలో ప్రజాప్రతినిధులను, అధికారులను , ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, అందరితో ప్రేమగా ఉంటూ ప్రజలతో మమేకమవుతూ పనిచేస్తున్నాను .

నవ తెలంగాణ : మండలంలో జరిగిన అభివద్ధి పనులు ?

జెడ్పిటీసీ : ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య ల సహకారంతో వేలేరు మండలం అభివృద్ధి చెందుతుంది.2022 జనవరి 14న హన్మకొండ కలెక్టర్ కార్యాలయ ప్రారంభోత్సవంలో వేలేరు మండలంలోని ప్రతి గ్రామానికి సాగునీటి వసతి కల్పించేవిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.104 కోట్లు కేటాయిస్తూ ప్రకటన చేయడం అట్టి పనులకు 2023 ఫిబ్రవరి 27న రాష్ట్ర ఐటి, పురపాలక శాఖా మాత్యులు కేటీఆర్ వేలేరులో ప్రారంభించడం ఆనందంగా ఉంది.అదేవిదంగా 36 కోట్లతో సాయిపేట్ నుండి వేలేరు వరకు డబుల్ బిటి రోడ్డు విత్ డివైడర్ సాంక్షన్ అయి పనులు పూర్తయ్యాయి. వేలేరు మద్దెలవాగు నుండి పోలీసు స్టేషన్ వరకు దాదాపు 1 కిమీ దూరం పూర్త యితే అంతా పూర్తయినట్లే అ లాగే అన్నయ్య పల్లా రాజేశ్వర్ రెడ్డికృషితో వేలేరు నుండి కొత్తకొండ, వేలేరు నుండి నారాయణగిరి, వేలేరు నుండి జనగామ జిల్లా కలిసే వరకు డబుల్ బిటి రోడ్డు నిర్మించుకుంటామనే విశ్వాసం ఉంది. నేను జెడ్పిటీసీగా మొదటగా కేజీబీవీ పాఠశాల శంఖుస్థాపనలో భాగస్వామ్య మయ్యాను. జెడ్పిచైర్మన్ ఎం.సుదీర్ కుమార్ సహకారంతో నాకు కేటాయించిన రూ.82 లక్షలకుపైగా జెడ్పి నిధులతో వేలేరు,గోళ్లకిష్టంపల్లి , షోడషపల్లి , కన్నారం, బండతండ, మల్లికుదుర్ల, గుండ్లసాగర్, శాలపల్లి, పీచర, మద్దెలగు డెం, కమ్మరిపేట, చింతలతండ, లోక్యతండా గ్రామాలకు సిసి రోడ్లు , ఎక్కువ మొత్తంలో బోర్లు వేసాము. రెండు బో ర్లు సక్సెస్ కాలెదు. అవి కుడా పూర్తి చేసుకుంటాం.

నవ తెలంగాణ : మహిళా అభివద్ధికి చేసే కార్యక్రమాలు ?

జెడ్పిటీసీ : రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివద్ధికి అమలు చేస్తున్న సంక్షేమ పతకాలు కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ , కేసీఆర్ కిట్ అర్హులైన లబ్దిదారులకు అందేలా కషి చేస్తున్నాను . ఆరోగ్య మహిళా కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు అది ప్రభుత్వం ఈ రోజే ప్రారంభిస్తుండడం . మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజ అభివద్ధి సాధ్యమనే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పానికి నిదర్శనం. షీటీమ్ ద్వారా ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పిస్తుంది . స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తున్నాను .

నవ తెలంగాణ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మీరిచ్చే సూచన ?

జెడ్పిటీసీ : మహిళలు తప్పనిసరిగా ఉన్నత విద్యను అభ్యసించాలి . ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన పెంచుకోవాలి , విద్యార్థి దశలోనే ఒకలక్ష్యం ఎన్నుకొని , అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని , ఆటుపోట్లను తట్టుకొని ముందుకు సాగుతే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు.

మహిళా బిల్లు ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 13నుండి ప్రారంభం అయ్యే పార్లమెంట్ సమావేశాలలో మహిళా బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించాలని కోరుతూ భారత జాగతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మర్చి 10న ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో తలపెట్టిన దీక్ష ను జయప్రదం కావాలని భారత జాగతి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు, ఐకెపి వీవోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి రూపొందించిన వాల్ పోస్టర్ ను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం తొర్రూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్య మంత్రి కెసిఆర్ కేంద్రంలో అధికారంలో బీజేపీ ప్రభుత్వం 50శాతం మహిళలకు అమలు చేయకున్నా,ఇ క్కడ అమలు చేసి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కెసిఆర్ అని కొనియాడారు. అనంతరం మారిపెల్లి మాధవి మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశం లో మహిళా బిల్లు పెట్టాలని కవిత చేస్తున్న పోరాటానికి రాష్ట్ర వ్యాపితంగా మహిళలు సంపూర్ణ మద్దతను ప్రకటిస్తున్నారని అన్నారు. బిల్లు పెట్టకపోతే తెలంగాణ లో మహిళలు బిజెపికి పార్టీకి తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు.

ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన గొట్టిగొర్ల మహేందర్ (30) ఈ నెల 7న 12.30గంటల సమయం లో పొలం వద్ద చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. 6 నెలల నుండి కడుపునొప్పితో బాధపడుతూ నొప్పి భరించలేక చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మత్తునికి ఒక కుమారుడు , మతుని తండ్రి సోమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని కేసముద్రం రమేష్ బాబు తెలిపారు.

ఫాసిజం ప్రమాదంలో భారతదేశం సదస్సు

నవతెలంగాణ-బయ్యారం

ఫాసిజం ప్రమాదంలో భారతదేశం అనే అంశంపై సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్స్ ను మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ ఎంఎల్ ప్రజాపందా సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లాకంటి సూర్యం మాట్లాడుతూ ఫాసిజం ప్రమాదంలో భారతదేశం, భారత దేశంలో ఫాసిజం ఆర్థిక రాజకీయ కారణాలు, భారత రాజ్యాంగం ఫెడరలిజం పౌర సంస్థల పై దాడులు విద్యా సంస్థతిక రంగం ఫాసిజం, ఫాసిజం దళితుల మైనార్టీలపై దాడులు పాసిస్ వ్యతిరేక పోరాటాలు మన కర్తవ్యాలు అనే అంశాలపై ఈ నెల 10న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జక్కుల యాకయ్య, టౌన్ కమిటీ సభ్యులు గుర్రం పూర్ణ, భక్తుల ధనంజయ, ఎస్ కే జానీ, బత్తుల కష్ణ, జల్లి వెంకన్న, వాసంశెట్టి అప్పయ్య, గండు గుట్టయ్య, రాముడు, మహేష్, ప్రభాకర్ రెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ కన్నుమూత



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ, రేషన్ డీలర్ గోనెల యాదగిరి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి అన్నివిధాలుగా ఆదుకుంటా మని కార్పోరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, మేకల హరిశంకర్, రేషన్ డీలర్ల సంఘం బాధ్యులు చిలగాని మోహన్, మేకల తిరుపతి,సాంబయ్య ఉప్పులరమేష్, చిదర రమేష్, బాబు, సిద్దార్థ, తదితరులున్నారు.

మహిళలకు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలి

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కూరాకుల భారతి



నవతెలంగాణ-పర్వతగిరి

మహిళలపై రోజురోజుకు పెరిగిపోతున్న హింసాంత్మక దాడులు, అత్యాచారాలు,గహహింసలు జరుగుతున్న ప్రభుత్వాలు తాత్కాలిక చట్టాలతో సరిపుచ్చుతూ దాటవేస్తున్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా ప్రత్యేక చట్టాలు అమలు చేయాలి అని రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కూరాకుల భారతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. దేశంలో ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట అనకుండా మహిళలపై ఎన్నో అఘాయిత్యాలు, లైంగిక వేదింపులు,యాసిడ్ దాడులు ఎన్నో జరుగుతున్నాయన్నారు.వీటిని అరికట్టడంలోభాగంగా ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. నిర్భయచట్టాన్ని అమలు చేసిన పురుషాధిక్యత,అహంకార పూరిత వాతావరణంలో ఎందరో స్త్రీలు నలిగి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.నేటి సమాజంలో పురుషుల కంటే స్త్రీలు అన్ని రంగాల్లో సాధికారతను సాదిస్తున్నప్పటికి ఇంకా వారికి స్వేచ్ఛాపూరిత వాతావరణం కల్పించి అనుకూలంగా ఉండేవిధంగా ప్రభుత్వాలు కృషి చేయాల న్నారు.స్త్రీ ఒక తల్లిగా, చెల్లిగా, అక్కగా భార్యగా, అన్నీ బాధ్యతలను చేపడుతూ ప్రతి ఏటా ఇలాంటి మహిళా దినోత్సవాలు జరుపుకున్న లాభం లేదని,ఆడది ఆది శక్తి కావాలని,ధైర్యం,ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని కోరారు.పురుషులు కూడా స్త్రీని ఒక యంత్రంగా భావించకుండా తమతో పాటు సమానమనే ఆలోచనా సరళి ని అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్ల పుట్టిందంటే నెత్తిమీదకుంపటిలా భావించే ఈ రోజుల్లో బరువు అనుకోకుండా కొడుకుతో సమానంగా అన్ని హక్కులు కల్పిస్తే వా రు కూడా కొడుకుల కంటే ఎక్కువగా ప్రేమాను రాగాలు చూపుతారన్నారు. కం ప్యూటర్ యుగం వచ్చిన ఇంకా మూఢ నమ్మకాలకు స్వస్తి పలికి బాలికలను రక్షిం చి, చదివిద్దాం అన్నారు.స్త్రీ లేంది ప్రపంచం లో మనుగడే ఉండదన్నారు. ఎక్కడై తే స్త్రీలు పూజింప బడతారో అక్కడ సర్వ దేవతలు ప్రత్యక్ష మవుతారాన్నారు.

మహిళలు మానసికంగా చాలా శక్తి వంతులు : డాక్టర్ సౌమ్యాగోయల్



నవ తెలంగాణ-హన్మకొండ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ సౌమ్యా గోయల్ తో ప్రత్యేక ఇంటర్వ్యూ. పౌష్టికరమైన ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యాంగా ఉండి. వారి శక్తి కుటుంబానికి తద్వార సమాజానికి ఉపయోగ పడుతుంది దేవిక మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ శస్త్రచికిత్స వైద్యనిపుణులు డాక్టర్ సౌమ్యా గోయల్ పేర్కొన్నారు. హన్మకొండలోని దేవిక మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ సౌమ్యా గోయల్ నేతత్వంలోని శస్త్రచికిత్స వైద్య బందం ఎన్నో అరుదైన చికిత్సలు చేసారు. ముఖ్యంగా గర్భిణీలకు చేసిన శస్త్రచికిత్సలో ప్రతిభ కనబరచి ప్రత్యేకత చాటారు. ఒక గర్భిణి 4వ గర్భంలో ఉండగా, ఆమెకు ప్లాసెం టా అనగా కడుపులోని పిండానికి ఆహారం ఇచ్చే అవయవం ప్లాసెంటా ప్రీవియా సమస్యను గుర్తించి 9 నెలల గర్భధారణ సమయంలో అరుదైన శస్త్రచికిత్సను హాస్పి టల్ శస్త్రచికిత్స బందంతో కలిసి విజయవంతంగా నిర్వహించాము. ఇది మచ్చుకు మాత్రమే. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'నవ తెలంగాణ' డాక్టర్ సౌమ్యా గోయల్ తో ప్రత్యేక ఇంటర్వ్యూ



నవ తెలంగాణ : డాక్టరు గారు నమస్కారం శస్త్రచికిత్సలో మీకు మంచి పేరుంది. ఎన్నోరకాల శస్త్రచికిత్సలు విజయవంతంగా రోగులకు చేయడానికి మీరు అవలంభిస్తున్న మార్గాలేమిటి ?

డాక్టర్ : రోగి మనల్ని సంప్రదించినపుడు కేస్ స్టడీ పరిపూర్ణంగా చేయడం తోపాటు డయాగ్నసిస్ చేసి శస్త్రచికిత్స తప్పనిసరైతే దేవిక మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ శస్త్రచికిత్స బందం ప్రక్క ప్రణాళికతో శస్త్రచికిత్స చేయడంతో శస్త్రచికిత్సలు విజయవంతమవుతున్నాయి.

నవ తెలంగాణ : మీరు విజయంవంతంగా పూర్తిచేసిన శస్త్రచికిత్స ?

డాక్టర్ : చాలాఉన్నాయి. వాటిలో గర్భిణీకి ప్లాసెంటా ప్రీవియా సమస్యకు విజయంవంతంగా శస్త్రచికిత్స చేయడం ఒకటి.

నవ తెలంగాణ : దేవిక మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రత్యేకత ?

డాక్టరు : అని రకాల ఆరోగ్యసమస్యల చికిత్సకు అనుభవజ్ఞులైన, వెల్ క్వాలిఫైడ్ వైద్యబందం, స్టాఫ్ ఉండటం.

నవతెలంగాణ : దేవికా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఎమైనా వినూత్న కార్యక్రమలు నిర్వహించారా ?

డాక్టర్ : పిసిపిఎన్డిటి ఆక్ట్, సైబర్ క్రైమ్,హ్యూమన్ ట్రాఫికింగ్,చైల్డ్ లేబర్, ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ (పిసిపిఎన్డిటి) చట్టం అంటే ప్రినేటల్ లింగ నిర్ధారణను నిషేధించడంలాంటి అంశాల పై అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటుచేసాము.

నవ తెలంగాణ : నేడు మహిళల పరిస్థితి ?

డాక్టర్ : అనాది నుండి నేటివరకూ కుటుంబంలో ఆడపిల్ల జన్మించిందంటే అసంతప్తి కుటుంబాలలో ఇంకా పోలేదు. మహిళలు లేకపోతే సమాజ మనుగడ లేదు. పుట్టిన కానుండి చనిపోయేవరకు వివిధ పరిస్థితుల్లో మహిళలు త్యాగాలు చేస్తూ ఓర్పుతో, సహనంతో, ధైర్యంతో కుటుంబాలను నడిపిస్తూ సమాజ అభివద్ధికి పాటుపడుతున్నది వాస్తవం. ఈ దిశగా మహిళలపట్ల సమాజ దక్కోణం ఇంకా మారాల్సి ఉంది.

నవ తెలంగాణ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీసందేశం ?

డాక్టర్ : మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. నేను డాక్టరు వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నాను. మహిళలకు అన్నిరంగాలలో రాణించే శక్తి, సామర్థ్యాలు అవకాశాలున్నాయి. జీవితంలో క్రమశిక్షణ, సాధిం చాలనే పట్టుదల,వృతిపట్ల నిబద్ధత ఉంటె ఏరంగంలోనైనా మహిళలు రాణించవచ్చు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి





నవతెలంగాణ-వేలేరు

మహిళామణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మ హిళలు అన్నిరంగాలలో ముందుండాలి. అలాగే కారు డ్రైవింగ్‌లో కూడా ఉండాలన్నదే లక్ష్యం. సిమ్యులేటర్, పవర్ స్టీరింగ్ డ్రైవింగ్ శిక్షణతో డ్రైవింగ్‌లో మహిళలలో డ్రైవింగ్ పట్ల భయం మాయం , ఆత్మ విశ్వాసం రెట్టింపు. పురుషులకు ఏమాత్రం తీసిపోని విధంగా డ్రైవింగ్‌లో అత్యుత్తమ శిక్షణ. హన్మకొండలో స్టార్ మోటర్ డ్రైవింగ్ స్కూల్ ప్రత్యేకత కారు లేకుండానే డ్రైవింగ్‌ను నిర్వాహకులు మర్రిపెల్లి రాజేందర్ నిర్వాహకులు స్టార్ మోటర్ డ్రైవింగ్ స్కూల్ సరికొత్త శిక్షణ. కొత్తగా కారు డ్రైవింగ్ నేర్చుకోవాలంటే ఎవరికైనా కాస్త భయం ఉండటం సహజం. ముఖ్యంగా మహిళలకు ఇలాంటి సందేహం అవసరం లేదు. అన్ని రంగాలలో రాణిస్తున్న మహిళలు కారు డ్రైవింగ్ లో కూడా రాణించాలి . ఒకేసారి కారు స్టీరింగ్ పట్టుకుని డ్రైవింగ్ చేస్తుంటే ఆత్మ విశ్వాసం కలగాలి అంటే ముందు కారు లేకుండా డ్రైవింగ్ నేర్చుకోవాలి. అదేంటి కారు లేకుండా డ్రైవింగ్ ఎలా చేస్తాం.. అనే సందేహం మీకు వచ్చిందా?.. అదే సిమ్యులేటర్ పవర్ స్టీరింగ్ డ్రైవింగ్. మరో రకంగా చెప్పాలంటే చిన్నపిల్లలు వీడియో గేమ్ ఆడుకునే తరహా లో ఉండే సరికొత్త పరికరం ఇది. చుట్టూ ఉండే స్క్రీన్ లో ఇస్తున్న కమాం డ్లను ఫాలో అవుతూ ఈజీగా డ్రైవింగ్ నేర్చుకోవచ్చు. అనంతరం ప్రత్యంక్షం గా కారుతో డ్రైవింగ్ నేర్చుకుంటే సులువుగా నేర్చుకోవచ్చు, ఇదేవిధంగా మేము శిక్షణనిస్తున్నాం.

సిమ్యులేటర్, పవర్ స్టీరింగ్ డ్రైవింగ్

ముంబయికి చెందిన టెక్నోసమ్ కంపెనీ రూపొందించిన సిమ్యులేటర్ పై డ్రైవింగ్ నేర్చుకోవడం చాలా ఈజీ. కొత్తగా డ్రైవింగ్ నేర్చుకోవాలనుకునేవారు, సీనియర్ సిటిజన్లు, మహిళలు అత్యంత సులువుగా సిమ్యులేటర్ పై డ్రైవింగ్ నేర్చుకోవచ్చు.

హన్మకొండ నక్కలగుట్టలోని సుప్రభ హొటల్ వెనకాల ఉన్న స్టార్ మోటర్ డ్రైవింగ్ స్కూల్ లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ప్రత్యేకంగా ఉన్న ఒక గదిలో ఈ సిమ్యులేటర్ ఉంటుంది. కారులో ఉండే అన్ని ఫీచర్స్ ఇందులో ఉంటాయి. వీటితో పాటుగా రహదారి అనుభూతిని కలిగించే స్క్రీన్ లు ఉంటాయి. ట్రైనర్ సహాయంతో కారును నడుపుతూ నిజమైన కారును నడుపుతున్న అనుభూతిని పొందవచ్చు. ఈ సిమ్యులేటర్‌పై ఐదు రోజుల పాటు పూర్తిస్థాయి శిక్షణ ఇస్తారు. అనంతరం ప్రత్యక్షంగా మరో 25రోజుల పాటు సుశిక్షితులైన డ్రైవర్ల పర్యవేక్షణలో డ్రైవింగ్ నేర్పిస్తారు. ప్రతిరోజు 6 కి.మీ చొప్పున 30 రోజులపాటు శిక్షణ ఇస్తారు. ట్రాఫిక్ రూల్స్‌ని వివరిస్తూ, ప్రత్యేకంగా బుక్‌లెట్‌ని అందించడం స్టార్ మోటర్ డ్రైవింగ్ స్కూల్ ప్రత్యేకత.

మా ప్రత్యేకతలే స్టార్‌గా నిలబెట్టాయి : మర్రిపెల్లి రాజేందర్, నిర్వాహకులు

వరంగల్ ట్రైసిటీలో ఎక్కడా లేని విధంగా మేము ఆధునిక డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నాం. సిమ్యులేటర్ మరియు పవర్ స్టీరింగ్ డ్రైవింగ్ ఎన్నో అనుభూతులను ఇస్తుంది. డ్రైవింగ్ నేర్చుకునే వారిలో పూర్తి ఆత్మశిశ్వాసం నింపేలా ఈ శిక్షణ అత్యంత సులువుగా ఉంటుంది. అదే విధంగా వర్షం పడుతున్నప్పుడు డ్రైవింగ్ ఎలా చేయాలో కమాండ్ కంట్రోల్ ద్వారా ముందుగానే నేర్పిస్తాం. ఇంకా పొగమంచు, రాత్రిపూట డ్రైవింగ్, ఎక్కువ ట్రాఫిక్ ఉన్నప్పుడు ఎలా నడపాలో వివరిస్తాం. ఫీల్‌తో డ్రైవింగ్ నేర్చుకోవడంలో మేము తగినంత సహకారం అందిస్తాం. అన్ని వయసుల వాళ్లు, ముఖ్యంగా మహిళలు సిమ్యులేటర్ డ్రైవింగ్ శిక్షణకు ఆసక్తి చూపుతున్నారు.

సంప్రదించాల్సిన చిరునామా
స్టార్ మోటార్ డ్రైవింగ్ స్కూల్
నక్కల గుట్ట, హన్మకొండ
మొబైల్ నంబర్ : 9866707035, 8341641445

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

ఏకశిలా హై స్కూల్ ప్రిన్సిపాల్ భేతి శైలజ



నవతెలంగాణ-హన్మకొండ

మహిళలు నిత్యజీవితంలో అన్ని రంగాల్లో రాణించాలని హన్మకొండ లోని ఏకశిలా హై స్కూల్ ప్రిన్సిపల్ బేటి శైలజ కొండల్ రెడ్డి అన్నారు. ప్రపంచ మహిళాదినోత్సవ సందర్భంగా ఆమెతో నవ తెలంగాణతో ప్రత్యేక ఇంటర్వ్యూ. నమస్తే మేడం. మీకు ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా 'నవ తెలంగాణ' తరపున ప్రత్యేక శుభాకాంక్షలు.

నవతెలంగాణ : ఏకశిలా హై స్కూల్ ప్రిన్సిపాల్ గా మీరు ఎప్పటి నుంచి విధంగా నిర్వహిస్తున్నారు?

ప్రిన్సిపాల్ : నేను ఈ పాఠశాలలో మొదట ఉపాధ్యాయులుగా పని చేశాను ఆ తర్వాత గత ఆరేళ్లగా ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నాను.విద్యా సంస్థకు ప్రిన్సిపాల్ గా పని చేయడం చాలా ఆనందం కలిగిస్తుంది ప్రధానంగా పరసులను పాఠశాల విద్యార్థులతో మమేకమై పనిచేయడం ఎలాంటి ఇబ్బంది ఉండదు

నవతెలంగాణ : మీ కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంటుంది ?

ప్రిన్సిపాల్ : కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే లేకపోతే మహిళలు ఏ రంగంలో కూడా రాణించలేరు ఒక్కోసారి రాత్రి 8 గంటల వరకు కూడా పని ఒత్తిడిలో పడి పాఠశాలలో ఉండిపోతాం కాబట్టి కుటుంబ సభ్యులు నమ్మకంతో మనల్ని ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా సమర్థవంతంగా పనిచేస్తాం

నవతెలంగాణ : మీ పాఠశాల ఉపాధ్యాయులు మీకు సహకరిస్తారా?

ప్రిన్సిపాల్ : తప్పకుండా సహకరిస్తారు. మనం వాళ్లను సహ ఉద్యోగులుగా మాత్రమే చూడకుండా వారిని కూడా మన కుటుంబ సభ్యులుగా చూడాలి వారి ఆపద సమయంలో ఆనంద సమయంలో మనం వారిని తప్పకుండా ఆదరించాలి అప్పుడే వారు మనకు పూర్తిగా సహకరిస్తారు

నవతెలంగాణ : మహిళా దినోత్సవం నాడు మీరిచ్చే సలహాలు, సూచనలు ?

ప్రిన్సిపాల్ : విద్యార్థి దశ నుండి ప్రతి తల్లిదండ్రులు అబ్బాయిలు వేరే అమ్మాయిలు వేరే అని చూడకుండా అందరినీ సమానంగా చదివించాలి తల్లిదండ్రుల ఇష్టానుసారం కాకుండా పిల్లల ఇష్టాల ప్రకారం చదివించి వారిని ప్రయోజకుల్ని చేయాలి

మహిళలు సమర్థవంతంగా పనిచేయాలి

ఆర్.సునీత, పర్యావరణ ఉమ్మడి జిల్లా అధికారి



నవతెలంగాణ-హనుమకొండ

మహిళా ఉద్యోగులు కుటుంబ సభ్యుల సహకారంతో తమ విధినిర్వాలను సమర్థవంతంగా పనిచేసే మంచి పేరు ప్రకటన తెచ్చుకోవాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వరంగల్ ఉమ్మడి జిల్లా అధికారి ఆర్ సునిత అన్నారు నేడు ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఆమెతో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ. ఏనమస్తే మేడం మీకు ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

నవతెలంగాణ : మీరు ఇంతకు ముందు విధులు ఎక్కడ నిర్వహించారు. వరంగల్లో ఎప్పుడు చేరారు?

అధికారిణి : నేను హైదరాబాదులో 2006లో మొదటిసారిగా పదవి బాధ్యతలు స్వీకరించాను. ప్రమోషన్ పై సీనియర్ అధికారిగా వరంగల్లో ఆగస్టు 2022లో పదవి బాధ్యతలు స్వీకరించాను

నవతెలంగాణ : జిల్లాలో మీరు ఏ శాఖలపై పర్యవేక్షణ చేస్తారు ?

అధికారిణి : నేను వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలపై మరియు ఆసుపత్రుల విడుదల నిర్మాణపై ప్రముఖంగా పరివేక్షిస్తుంటాను పరిశ్రమలో ఆసుపత్రులు ప్రధానంగా అన్ని అనుమతులతో పాటు తప్పనిసరిగా పర్యావరణ అనుమతులు కూడాతీసుకోవాలి లేనిచో వాటిపై చిట్టారీత్యా తీసుకునే అధికారం మాకుంది

నవతెలంగాణ : మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు మీరు ఇచ్చే సలహాలు సూచనలు

అధికారిణి : ప్రధానంగా మహిళలు ఇంటి బాధ్యత పాటు వత్తి నిర్వహణ బాధ్యతలు కూడా నిర్వహించడం చాలా కష్టం కానీ సమాజంలో పురుషుల కన్నా ఎక్కువ మహిళలు తమ వత్తిలో సమర్థవంతంగా పనిచేస్తున్నారు. కానీ కొన్ని కుటుంబాల సభ్యుల సహకారం ఉండటం లేదు దయచేసి ప్రతి కుటుంబాలోని మహిళ ప్రభుత్వ ఉద్యోగం అయిన ప్రైవేటు ఉద్యోగం అయిన చేస్తే దయచేసి సహకరించండి.

ఆదమరిస్తే .. అంతేసంగతులు

గతుకులమయంగా ప్రధాన రహదారి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలం కేంద్రంలో ప్రధాన రహదారి మట్టి రోడ్డును తలపిస్తుంది. భారీ వాహనాల రాకపోకల మూలంగా నడిరోడ్లపై ఏర్పడిన పెద్ద, పెద్ద గుంతలతో విపరీతమైన దుమ్ము ధూళి గాల్లోకి వెదజల్లుతుండడంతో ప్రజలు ముఖ్యంగా చిన్నపిల్లలు కు శ్వాసకోశ , ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మవ్యాధుల్ను ప్రబలుతున్నాయని తల్లిదండ్రులు అతలకుతలమవుతున్నారు. కాలుష్యం తో మరికొన్ని రోగాలు వచ్చే అవకాశాలు ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారి రోడ్లు గుంతల మయంగా మారడంతో దుమ్ము దూళి అరచేయి మందంతో ఇండ్ల మీద పడడం వల్ల కొంతమంది గహిణులు వారి ఇండ్ల ముందు దుమ్మును తినే ఆహార పదార్థాలలో మరియు గిన్నెలలో దుమ్మును శుభ్రం చేసుకుంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారులు వారి దుకాణాల ముందు పొద్దున ,మధ్యాహ్నం ,సాయంత్రం దుమ్ము లేవకుండా నడిరోడ్డుపై వందల బిందెలతో నీటిని చల్లుకుంటూ బతుకు జీవుడా అంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వాహనదారులు అత్యవసర పనుల నిమిత్తం రహదారి వెంట వెళ్లాలంటే నరకం గుర్తొస్తుందని ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందని బిక్కు బిక్కు మంటూ రోడ్లపై ప్రయాణించవలసి వస్తుందని ప్రజలు ప్రజా ప్రతినిధులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి మట్టితో నిండిన తారు రోడ్లను మరమ్మతులు చేపట్టి దుమ్ము ధూళితో రోగాల భారీ నుండి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

మహిళల రక్షణకు కఠిన నిబంధనలు అమలు చేయాలి

పింగిలి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి సుహాసిని



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మహిళా దినోత్సవం సందర్భంగా పింగిలి ప్రభుత్వ మహిళా డిగ్రీ స్వయంప్రతిపతి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి సుహాసిని వారి ఆలోచనలను అభిప్రాయాలను తెలుపుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల నుండి కాపాడడానికి మహిళల రక్షణకు కఠిన నిబంధనలు అమలు చేయాలని సమాజంలో మా ర్పు అనేది అట్టడుగు స్థాయి నుంచి రావాలి అంటే తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలకు చిన్నతనం నుండే నీతి మరియు నైతిక విలువలను బోధించాలన్నారు మహిళలు ఆత్మస్థైర్యంతో అని రంగాలలో ముందడుగు వేయాలన్నారు మహిళలకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు ఉచిత విద్య అందించాలన్నారు మహిళల హక్కుల గురించి, అక్షరాస్యతను పెంపొందించడానికి, నైపుణ్యాలను జోడించడానికి మహిళల జీవనోపాధిని మెరుగుపరచడానికి అన్ని చర్యలు తీసుకుంటే, సమాజంలో జరిగే వివక్షను ఎదుర్కొని ఆత్మ స్థైర్యంతో నిలబడి అనుకున్నా లక్ష్యాలను సాధించే అంత ధైర్యము మహిళల అవసరమైన సాధికారతకు దారితీస్తుందన్నారు.

మహిళలు అవసరమైన అవకాశాలను అందిపుచ్చుకొని దాని నెరవేర్చుకునేందుకు నిరంతరం కషి చేయాలి అన్నారు.

అభివృద్ధిలో ఆదర్శం ఎర్రబెల్లి గ్రామం









నవ తెలంగాణ-వేలేరు

వేలేరు మండల లోని ఎర్రబెల్లి గ్రామం అభివద్ధిలో ఆదర్శంగా నిలుస్తుంది .పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేసుకున్నారు. గ్రామ సభలు నిర్వహించి ప్రణాళిక ప్రకారంగా రూపొందించుకొని అన్ని పనులను అమలు చేయడంతో ఫలితం నేడు ప్రతిబింబిస్తుంది. ఏడాదిన్నర కాలంలో అన్ని హంగులతో ముస్తాబై ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామంలోని అన్ని కాలనిలో మురికి కాలువలు సీసీ రోడ్లు 90 శాతం వరకు పూర్తి చేసుకున్నారు.గ్రామంలో ప్రతి వీధికి అడుగడుగునా కరెంట్ పోల్స్ కి ఎల్ ఈడి లైట్లను ఏర్పాటు చేసుకున్నారు.గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా వైకుంఠ ధామం, పల్లె ప్రకతి వనం,డంపింగ్ యార్డు,షెగ్రియేషన్ షెడ్,అవెన్యూ ప్లాంటేషన్,పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాలను పూర్తి చేశారు.మిషన్ కాకతీయ పథకం కింద చెరువులను,కుంటలను పునర్నిర్మించుకున్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ పథకం కింద 3 వాటర్ ట్యాంక్ లను నిర్మించి ప్రతి ఇంటికి నల్లా ద్వారా త్రాగు నీటి సదుపాయాన్ని అందచేశారు. గ్రామంలో 50 వేలతో తడి పొడి చెత్త బుట్టలను కొనుగోలు చేసి ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.ప్రజలకు ప్రతి రోజు తడి పొడి చెత్తపై అవగాహన కల్పించి ప్రతి రోజు తడి పొడి చెత్తను సేకరించి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా షెగ్రియేషన్ షెడ్ , డంపింగ్ యార్డు కు తరలిస్తున్నారు. .తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా గ్రామంలో విడతల వారీగా 10 వేల మొక్కలను నాటారు.ప్రతి మొక్కకు ట్రిగార్డును అమర్చగా అందులో దాదాపు 96శాతం మొక్కలు బ్రతికినవి,నాటిన ప్రతి మొక్కకు ట్రాక్టర్ ద్వారా ప్రతిరోజు నీరు అందిస్తున్నారు.గ్రామంలో నర్సరీ ,పల్లె ప్రకతి వనాలను ఏర్పాటు చేశారు.ఇందులో వివిధ రకాల పూలు,పండ్లు నీడ నిచ్చే మొక్కలను నాటించి ప్రకతి వనాన్ని అందమైన సుందర పార్కులాగా తయారు చేసుకున్నారు. ఊర చెరువులు , కుంటలు ఒకే దగ్గర ఉండటంతో ఊరికి సరికొత్త అందాన్ని ఇచ్చింది. పారిశుద్ధ్య చర్యలలో భాగంగా గ్రామంలోని దాదాపు 4కి.మీ.రోడ్లు 3 కి.మి మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడం జరుగుతుంది. హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సహకారంతో ఎమ్మెల్యే నిధుల నుండి నూతనంగా ఎర్రబెల్లి నుండి హవల్దార్ పల్లి వరకు రూ.46 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణం చేపట్టారు.అలాగే ఎర్రబెల్లి నుండి కొత్తకొండ వరకు మట్టి రోడ్లను మొరం పోయించి మరమ్మతులు చేపించారు.నర్సరీ నుండి మీది తండా వరకు మట్టి పోయించి రోడ్డు మరమ్మతులు చేపించారు.పట్టణాలలోనే కాకుండా పల్లెల్లో కూడా ప్రతిక్షణం ప్రతినిఘా లాగా గ్రామంలో 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎం జరిగిన ప్రతిక్షణం పాలకవర్గం నిఘా పెడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సీసీ కెమెరాలలో పర్యవేక్షిస్తు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ పంచాయతీ నుండి ప్రజలందరికీ ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా ఫిల్టర్ నీళ్లను సరఫరా చేస్తున్నారు.ఇంత అద్భుతంగా గ్రామాన్ని తిర్చిదిద్దినందుకు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

గ్రామాన్ని తీర్చి దిద్దడమే మా లక్ష్యం : సర్పంచ్ గూడ కవితరాజ్‌కుమార్



నా భర్త రెండు దఫాలు సర్పంచ్ గా ఎన్నికై గ్రామ అభివద్ధి పనులు చేసారు . 2019 ఎన్నికలో స్థానం జనరల్ మహిళకు కేటాయించడంతో ప్రజల ఆకాంక్ష మేరకు నా భర్త రాజ్ కుమార్ ప్రొత్సాహంతో ఎన్నికలలో పోటీ చేసి గెలిచాను. ఆయన అనుభవం, సహకారంతో మిగిలిపోయిన గ్రామ అభివద్ధి పనులు చేయడానికి అవకాశం వచ్చింది . మా నియోజకవర్గ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో తక్కువ సమయంలో పల్లె ప్రకతి పనులతో పరిష్కారానికి పునాది పడేలా చేసాం.దీంతో సంవత్సరంన్నర కాలంలోనే పనులు పూర్తి చేసి సమస్యలకు చెక్ పెట్టాం. ఎర్రబెల్లి గ్రామాన్ని అభివద్ధి బాటలో తీర్చి దిద్దడమే మా లక్ష్యం అని , రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో ఇంకా ఎన్నో మరిన్ని అభివద్ధి పనులు చేసి చూపిస్తామని, మా గ్రామానికి అన్ని విధాలుగా వెన్నుండి నడిపించి మాకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మేము ఎప్పుడు ఋణపడి ఉంటాం అని తెలిపారు. ఈ అభివద్ధిని ముందంజలో నడిపించిన మా పాలకవర్గనికి ధన్యవాదాలని కొనియాడారు.

గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని ఇప్పుడు చేసి చూపించాం గర్వంగా ఉంది : అల్లం సతీష్, ఉప సర్పంచ్

గ్రామంలో ఇంతవరకు ఇంత మార్పును ఎన్నడూ చూడలేదు.గతంలో ఎన్నడూ చూడని అభివద్ధిని ఇప్పుడు మా పాలకవర్గం తరుపున మా గ్రామాన్ని తీర్చిదిద్దే అవకాశం మాకు దక్కినందుకు చాలా గర్వంగా సంతోషంగా ఉంది. గ్రామంలో వీధులు మొత్తం సీసీ రోడ్లుగా మారాయి.దీంతో గ్రామ వీధులు సుందరంగా తయారయ్యాయి.పట్టణాలకే పరిమితం అనుకున్న పార్కులు ఇప్పుడు గ్రామాల్లో అత్యంత సుందరంగా తీర్చిదిద్దాం.దీంతో గ్రామ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుంది.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని గ్రామంలో 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసాం. మా దేవుడు మా నియోజకవర్గ నాయకులు ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో ఎప్పుడు కలిసి మెలిసి ఉంటున్నాం కాబట్టే వారు మా గ్రామానికి అన్ని విధాలకు సహాయం చేస్తున్నారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివద్ధి చేసి చూపిస్తామని ఇలాగే వారి చల్లని చూపు మా గ్రామం మీద ఎల్లప్పుడూ ఉండాలని మా గ్రామం తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నాం.

చాలా సంతోషంగా ఉంది గ్రామస్తుడు : గుడికందుల సంజీవ్

ఇంతవరకు ఎవరు చేయలేని మార్పును ఈ కొద్దీ రోజుల్లో ఇంతలా తిర్చి దిద్దిన సర్పంచ్ గూడ కవిత రాజ్ కుమార్ ,ఉప సర్పంచ్ అల్లం సతీష్ అలాగె గ్రామ పంచాయతీ పాలకావర్గానికి మా గ్రామానికి ఎప్పుడు ఆపద్బాంధవుడిగా ఉండి మాకు సహకరిస్తున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మా గ్రామం తరుపున కతజ్ఞతలు తెలియాయచేస్తున్నాం.

అభివద్ధిలో భాగస్వామ్యమైనందుకు సంతోషంగా ఉంది : మొగిలిచెర్ల శ్రీనివాస్, పల్లెప్రగతి ప్రత్యేకాధికారి



గ్రామ అభివద్ధిని చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. పల్లెప్రగతి ప్రత్యేకాధికారిగా అభివద్ధిలో బాగస్వామ్యం కల్పించినందులకు ఉన్నతాధికారులకు, సర్పంచ్, ఉపసర్పంచ్,గ్రామ పంచాయతీ పాలకావర్గానికి, సహకరించిన ప్రజలకు, సిబ్బందికి ధన్యవాదాలు.

మహిళా... నీకు వందనం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అన్నింటతానై.. అన్ని తానై సమాజంలో ఎదురయ్యే ఎన్నో అవరోధాలను చేయించుకుంటూ మహిళలోకం ముందుకు సాగుతుంది. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో మేము ఎవరికీ తీసి తీసిపోమంటూ ప్రతికూలతలోనూ అవకాశాలను చేజిక్కించుకుంటూ అన్ని రంగాలలోఅప్రతిహతంగా ముందుకు సాగుతున్నారు. ఆర్థిక,సామాజిక, సంస్కతిక రంగాలలో నేడు వనితలు రాణిస్తున్నారు అందరం ఎక్కగలం అవకాశాలు సష్టించగలమంటూ నింగికి ఎగుస్తున్నారు. దేశానికి వెన్నముకలా నిలుస్తున్న రక్షణ రంగంలోనూ మహిళలు అమేఘంగా రాణిస్తున్నారు.ఆడపిల్ల కుటుంబానికి భారం కాదని వెలుగునిచ్చే వెన్నెలని నిరూపిస్తున్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న కేసముద్రం మండలానికి చెందిన మహిళల అభిప్రాయాలను 'నవతెలంగాణ' పాఠకుల కోసం

విద్యుత్‌తోనే మహిళల అభివృద్ధి సాధ్యం : అల్లం రమ వైద్యురాలు



విద్యు తోనే మహిళల అభివద్ధి సాధ్యమవుతుందని సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే తప్పనిసరిగా ఉన్నత చదువులు అవసరం. సమాజంలో మహిళల పట్ల దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు అధికంగా జరుగుతున్నాయి అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలి. అంతేకాకుండా సమాజంలో మహిళకు సముచిత స్థానం కల్పించాలి. అంతేకాకుండా సమాజంలో మహిళకు సాటి మహిళగా మంచి గౌరవ మర్యాదలను ఇవ్వాలి. మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.

రాజకీయాల్లో మహిళలు రాణించాలి : రాజమణి అమీనాపురం సర్పంచ్



మహిళలు రాజకీయ పరంగాగా, విద్యాపరంగా, ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలి. ఈ మేరకు ప్రభుత్వాలు మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలి. మహిళా సమస్యలపై గళం విప్పేందుకు మంత్రివర్గాలలో స్థానం కల్పించాలి. మహిళలు ఒకరిపై ఆధారపడే స్థాయి నుండి తమ సొంత పరిపుష్టితో జీవించే సామర్థ్యం కలిగి ఉండాలి. మహిళలు ఒక రాజకీయాలను కాకుండా విద్య వైద్యం, రక్షణ రంగం, వైమానిక రంగాలలో కూడా ముందంజలో ఉన్నారడానికి అతిశక్తి ఏమిలేదు. అన్ని రంగాలలో మహిళలు కూడా పురుషులతో సమానంగా ఉద్యోగరీత్యా రాజకీయ విద్య లో రాణిస్తున్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి : మంద మౌనిక, ఎంఎస్ అధ్యక్షురాలు



ఆడపిల్ల కుటుంబానికి భారం కాదు ఆసరా అని గుర్తిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ తమకంటూ ప్రత్యేక స్థానాన్ని రూపొందించుకుంటున్నారు. గతంలో మహిళలు పొదుపుపై ఎక్కువ మక్కువ చూపి ప్రస్తుతం కుటుంబాన్ని వెళ్లదీయడానికి మహిళా సంఘాల ద్వారా పొదుపు చేసుకొని మహిళలు స్వసక్తిగా ఎదిగి మహిళా సాధికారత సాధించి కుటీర పరిశ్రమలు స్వయం సమద్ధితో కుటుంబాలను పోషిస్తున్నారు. అంతేకాదు పోటీ ప్రపంచంలో మహిళలు ముందుకు వస్తున్నారంటే స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకున్న బ్యాంకు, స్త్రీ నిది , స్వయం సహాయక సంఘాల రుణాలు, రుణాలను కుటుంబ భారం నుండి బయటపడేసి స శక్తిగా ఎదిగి కుటుంబాలన్నీ కూడా ఎంతో కొంత స్వయం సమద్ధి సాధించి మహిళా శక్తి ద్వారానే కుటుంబాలన్నీ కూడా మహిళా సాధికారత సాధించాయి.

గ్రామ అభివృద్ధే మా లక్ష్యం

కన్నారం సర్పంచ్ మల్లికరాజు



కన్నారం మహిళా సర్పంచ్ మార్క మల్లికారాజుతో ప్రత్యేక ఇంటర్వ్యూ.

కన్నారం గ్రామ అభివద్దే మా లక్ష్యం - మహిళ సర్పంచ్ మార్క మల్లికా దాతల సహాయంతో ఇచ్చే గౌరవ వేతనంతో 3 సంవత్సరాలు, రెండు సంవత్సరాలు ఉచితంగా మొత్తం 5 సంవత్సరాలు కన్నారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరేవిదంగా, విద్యార్థులు బడికి దూరం కాకుండా ప్రజలతో మమేకమై, కషి చేయడం. గ్రామంలోని ముల్కనూరు పాలకేంద్రంలో పనిచేయడం మూలానా మహిళలు ప్రజలతో మంచిసంబధాలు ఉండటం మూలానా భర్త రాజు ప్రొత్సాహంతో సర్పంచుగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి కన్నారం గ్రామ అభివద్దే లక్ష్యమంటున్న మహిలా సర్పంచి మార్కమల్లికా - రాజుతో 'నవ తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ

నవ తెలంగాణ : మీ రాజకీయ ప్రస్థానం ?

సర్పంచ్ : 2019 సర్పంచి స్తానం జనరల్ మహిళకు కేటాయించడం, ఉపాధ్యాయురాలిగా గ్రామంలోని ముల్కనూరు పాలకేంద్రంలో పనిచేయడం ములానా మహిళలు ప్రజలతో మంచిసంబధాలు ఉండటం మూలానా భర్త రాజు ప్రొత్సాహంతో సర్పంచ్‌గా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచాను.

నవ తెలంగాణ : మీ విద్యాభ్యాసం?

సర్పంచ్ : డిగ్రీ చదువుతున్నప్పుడు ఆక్సిడెంట్ ములానా డిస్కంటీన్యూ చేశాను.

నవతెలంగాణ : మహిళగా రాజకీయం ఎలా అనిపిస్తుంది ? రాణిస్తారంటారా ?

సర్పంచ్ : మహిళలకు మానసిక పరిపక్వత,ధైర్యం, విశ్వసం ఎక్కువ, అవసరమైనప్పుడు మాత్రమే ఎక్కువగా ఉపయోగిస్తారు. అలాంటి లక్షణమే నాకుంది . ఒక రాజకీయ రంగమే కాదు అన్నిరంగాల్లో రాణిస్తారు.

నవ తెలంగాణ : గ్రామంలో మీరుచేసిన అభివృద్ధి ?

సర్పంచ్ : ఎమ్మెల్యేలు సతీశ్ కుమార్, రాజయ్య , పల్లా రాజేశ్వర్ రెడ్డి జెడ్పిటీసి చాడ సరిత, ఎంపిపి తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, పాలక వర్గం ప్రజల సహకారంతో దాదాపు రూ.30 లక్షల నిధులతో సిసి రోడ్లు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నుండి శ్మశాన వాటిక, పల్లెప్రకతి వనం, డంపింగ్ యార్డ్, రూ.4.50 లక్షలతో సైడ్ డ్రైనేజి నిర్మాణ పనులతో పాటు వీధిలైట్లు , పారిశుధ్య పనులు పూర్తి చేసాము. ఇంకా రూ.55 లక్షల సిసి రోడ్లు మంజూరయ్యాయి. ఇంకా ఇటీవల రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు పళ్ల రాజేశ్వర్ రెడ్డి కృషి, ఎమ్మెల్యేల సహకారంతో రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఈ ప్రాంత సాగునీటి కోసం 103 కోట్ల పనులకు శంకుస్థాపన చేయడం అందులో 64 కోట్లతో గండిరామారం నుండి కన్నారం చెరువు నింపడానికి లిఫ్ట్ ఇరిగేషన్ ఎర్పాటు చేసి పనులు ఉండటం. వేలేరు మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి వెల్లడానికి 4 కోట్ల 27 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి స్పష్టత రావటం, 20 లక్షలతో గ్రామపంచాయతి భవన నిర్మాణానికి, బిసి కమిటీ నిర్మాణానికి ఎమ్మెల్యే సతీశ్ కుమార్ స్పష్టత నివ్వడం ఇవన్నీ నా పదవి కాలంలో జరగటం ఆనందంగా ఉంది.

నవ తెలంగాణ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మీరిచ్చే సందేశం ?

సర్పంచ్ : మహిళలు విజ్ఞన వంతులు అయినప్పుడే ఆత్మవిశ్వాశం పెరుగుతుందని తద్వరా అన్నిరంగాలలో రాణించవచ్చున్నారు.